18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 09 మార్చి 2025 | పేజీలు 20

# సజావుగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**నగరంలోని శ్రీ సత్యసాయి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని శ్రీ సత్యసాయి బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. శనివారం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 20,313 గాను 19,829 మంది హాజరు కావడం జరిగిందని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, కన్వీనర్ యం.వెంకటరమణ నాయక్ తెలిపారు. 484 మంది గైర్హాజర్

మిగతా 2లో

- రెండు జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకోవాలి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పరిటాల సునీత
- నా జీవితం వంటింటి నుంచి మంత్రి వరకు వెళ్లింది
- సెల్ ఫోన్ వినియోగంలో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- తన మాతృమూర్తికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పరిటాల శ్రీరామ్



క్యాన్సర్‌తో ఇక ఏ మహిళ కూడా మరణించకూడదని.. ఈవిషయంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.



# క్యాన్సర్‌తో ఏ మహిళ కూడా మరణించకూడదు

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జేఎన్టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శిక్షణా కలెక్టర్ వినూత్న, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఆర్టీసీ ఛైర్మెన్ పూల నాగరాజుతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఆడిటోరియం ఆవరణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆమె పరిశీలించారు. కొన్ని స్టాల్స్ ను సునీత ప్రారంభించారు. ఆ తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జిల్లాతో పాటు రాష్ట్రంలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒక మహిళ ఎన్నో కష్టాలు తట్టుకుని జీవితంలో ముందుకెళ్తుందన్నారు. అయితే కొన్ని సార్లు ఎదురయ్యే పరిస్థితులతో కుంగిపోతుంటారన్నారు. ఇందుకు నా జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఒకప్పుడు పరిటాల రవి భార్యగా వంటింటికి మాత్రమే పరిమితమయ్యానన్నారు. ఆ రోజు రవి హత్య తరువాత అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అప్పట్లో నాకు కనీసం ఏ విషయ మూ తెలిసేది కాదని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు,

మిగతా 3లో



## సమాజంలో మహిళల పాత్ర కీలకం..

### జిల్లాలో మహిళల భద్రతకు పెద్దపీట

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ... ర్యాలీ నిర్వహణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సమాజంలో మహిళల పాత్ర కీలకమని... జిల్లాలో మహిళల భద్రతకు పెద్దపీట వేశామని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడారు. మహిళలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అభివృద్ధి, పురోగతిని సాధించారన్నారు. అన్నిరంగాల్లో సాధికారత దిశగా పయనిస్తుండటం హర్షణీయమన్నారు. వేరే కొన్ని దేశాలలో పోల్చితే మన దేశంలో మహిళలు ఎంతో అభివృద్ధి సాధిస్తూ స్వేచ్ఛగా, గౌరవంగా జీవిస్తున్నారని గుర్తు చేశారు. మహిళల్లో శక్తి సామర్థ్యాలు మెండుగా ఉంటాయన్నారు. ఏ పోటీ పరీక్షల్లో చూసినా మహిళల ప్రతిభ అధికంగానే ఉంటుందన్నారు. మహిళల్లో ఓర్పుతో పాటు పట్టుదల కూడా అధికంగా ఉంటుందన్నారు. ఇంట్లో ఒక మహిళ చదువరి

మిగతా 3లో

## నేటి నుంచి ఖాద్రి లక్ష్మీ నారసింహుడి

# బ్రహ్మోత్సవాలు

- నేటి అంకురార్పణముతో ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- కదిరికి నలు దిశల స్వాగత తోరణాలు ఏర్పాటు

కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మో త్సవాలు ఈనెల 9న (ఆదివారం) నుంచి ప్రారంభం కానున్నా యి. తొలి రోజు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం ఆలయ అర్చకులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా బెంగళూరుకు చెందిన కేఎన్ నాగేశ్వరరావు కుటుం బం వ్యవహరిస్తారు. ఉత్సవాలలో భాగంగా అంకురార్పణం రోజు రావి చెట్టు కింద



మిగతా 2లో



## ప్రసాదు ఇది ఎలా సాధ్యం!?

- నడిమి వంక మరువంక అప్రోచ్ రోడ్డు అడుగడుగునా అక్రమణే

04





## నవ భారత్ పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ

### పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నవభారత్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులు భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెడ్ నిట్టూరు శశిభూషణ్ మాట్లాడుతూ... ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను బాగా రాయగలరని విశ్వాసం వ్యక్తం చేసారు. ఇది పరీక్షా సమయం, ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని తెలియచేసారు. ఉపాధ్యాయులు విషయవారీగా పరీక్షలు వ్రాసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి, నిట్టూరు అనిత, ఉపాధ్యాయులు పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాకెట్ల పిహెచ్‌సీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో పట్టు సాధించి, మగవారితో తీసిపోనంతగా ప్రగతి సాధించి, సమాజంలో తమదైన శైలిలో అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని వైద్యాధికారి డాక్టర్ పావని ఆకాంక్షించారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆరోగ్య సిబ్బందితో కలిసి శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పావని అన్ని వర్గాల మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యాధికారి సహా మహిళ ఉద్యోగినులతో కలిసి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. మహిళల సాధికారత, స్వాలంబన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమాజంలో మహిళల పట్ల సమన్యాయం జరిగేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ అధికారిని మంగమ్మ, భవాని, అనూష, లక్ష్మి, సిహెచ్ మా నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విలువల బడులలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్, పుస్తక మిత్ర (ఎన్ ఆర్ ఐవిఏ) సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కుందుర్పి మండల వ్యాప్తంగా రుద్రంపల్లి, ఎనుముల దొడ్డి, అపిలేపల్లి, అల్లాపురం, బెస్తరపల్లి, కృష్ణాపురం, కుందుర్పి, మలయనూరు, మాయదార్లపల్లి, తమ్మయ్య దొడ్డి, మందలపల్లి, కృష్ణాపురం, కెంచం పల్లి, బండమీద పల్లి గ్రామాలలోని విలువల బడుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఏకపాత్రాభినయ పోటీలలో 160 మంది భారతీయ ధీరవనితల పాత్రలతో, వేషధారణలతో 160 మంది విద్యార్థినులు చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుని అందరిలో స్ఫూర్తి నింపింది. పోటీల అనంతరం పాల్గొన్న విద్యార్థినులందరికీ ప్రశంసా పత్రాలు, తమ ప్రతిభ కనపరిచిన వాళ్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్, విలువల బడుల కోఆర్డినేటర్లు శ్రీకాంత్, రఘువీర, దిలీప్ మాట్లాడుతూ , అన్ని రంగాల్లో మహిళల పాత్ర ప్రధానమైనదని, అమ్మగా, జీవిత భాగస్వామిగా, అక్కగా, చెల్లిగా, కూతురిగా మనల్ని ఆదరిస్తూ నేడు వ్యవసాయం నుండి అంతరిక్షం దాకా అన్ని రంగాల్లో విజయకేతనం ఎగురవేస్తూ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న మహిళా మూర్తులందరికీ సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్, పుస్తకమిత్ర (ఎన్ఆర్ఐవిఏ)తరపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలువలబడుల ఉపాధ్యాయులు నాగరాజు, కావ్య, మర్రిస్వామి, దిలీప్, రఘు, లీలావతి, హనుమంతరాయుడు, అనిత, లక్ష్మి, మల్లికార్జున, సౌమ్య, గిరి, ఆశా లక్ష్మితో పాటు ఆయా గ్రామాల మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఖాద్రి లక్ష్మీ నారసింహుడి బ్రహ్మోత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉండే పుట్టమన్ను తీసుకొని నవధా న్యాలతో మంత్రోచ్ఛారణలు చేసి అష్టదిక్పాలకులకు, దేవతల ను స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకు తారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ ఈవో అధికారులు చేపడుతున్నారు. **స్వామివారి ఉత్సవాల వివరాలు :** ఖాద్రి సుడి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు కదిరి పట్టణంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ పక్షం రోజులు శ్రీవారు శ్రీదేవి భూదేవి అమ్మవార్లతో కలిసి తిరుమల వీధులలో ప్రతిరోజు ఓ ఉత్సవం పై స్వామివారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఈనెల 9న అంకురార్పణం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా.. 10న శ్రీవారి కల్యాణోత్సవం, 11న హంస వాహనం, 12న సింహ వాహనం, 13న హనుమంత వాహనం, 14న బ్రహ్మ గరుడసేవ, 15న శేష వాహనం, 16 న పగలు సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ , 17న మోహిని ఉత్సవం, 18న ప్రజా గరుడ సేవ, 19న గజ వాహనం, 20న బ్రహ్మ రథోత్సవం, 21 న అలుకోత్సవం, అశ్వ వాహనం, 22 న తీర్థవాది, 23న పుష్పయాగో ఉత్సవం, అనంతరం శ్రీవారి 16 రోజుల పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు




ఆలయ ప్రధానార్చ కులు ఏవీ నరసింహాచార్యులు, ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను తనివి తీరా చూసేందుకు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటా రని ఆలయ అర్చకులు తెలిపారు.

**కదిరికి నలు దిశలా స్వాగత తోరణాలు ఏర్పాటు :**

శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 9 నుండి ప్రారంభం కానుండగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కదిరి పట్టణానికి నలు దిశలా (తూర్పు పడమర, ఉత్తరం, దక్షిణం) వైపులా ఉన్న ప్రధాన రహదారులపై బ్రహ్మోత్సవాల స్వాగత తోరణాలు ఏర్పాటు చేయడం జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవా లను లక్షలాది మంది భక్తులు వీక్షించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే గోడ పత్రికలు ముద్రించి జిల్లాతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని పలు పట్టణాల్లో అంటించడం జరిగింది.

## సజావుగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

▸▸ మొదటి పేజీ తరువాయి

కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విద్యార్థులు 2,438 గాను, 2,301 మంది హాజరు అయ్యారని, 137 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. అనంతపురము పట్టణములో ఇద్దరు విద్యార్థులను మాల్ ప్రాక్టీస్ క్రింద బుక్ చేయడం జరిగిందన్నారు. కన్వీనర్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 04 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 4 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 14 పరీక్షాకేంద్రాలను, కస్టోడియన్లు 13 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శని వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ మహిళలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ ప్రశాంతి మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సామాజిక సేవ తోపాటు పురు షుల కన్నా దీటుగా మేము సైతం అంటూ ప్రతి కార్యక్రమంలో సమాజంలో ముందుంటు సేవా కార్యక్రమాలు తోపాటు విద్య వైద్య ఉద్యోగ అనేక రంగాలలో తమదైన శైలిలో సభ్య సమాజాన్ని మేల్కొల్పే విధంగా పోటీ పడుతున్నారని అందుకు కారణం రాజ్యాంగం స్త్రీలకుకల్పించిన ఏకైక సమానత్వ హక్కు అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారుతున్న కాలానికి అనుగుణంగా సభ్య సమాజంలో స్త్రీలపై వివక్షత చూపకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించే సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానమైన అంటూ ఆస్తి హక్కులు తోపాటు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి ప్రత్యేక గౌరవం అందించిన మన భారత రాజ్యాంగానికి మనం ఎంతో రుణపడి ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు స్త్రీలకు చట్టసభల్లో సమానత్వం ఉండాలని వారిని కూడా చట్ట సభలకు పంపి సమాజంలో జరుగుతున్న వివక్షతకు అవకాశం లేకుండా చేశారని కొనియా డారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమాజంలో స్త్రీల యొక్క పాత్ర సమాజానికి ముఖ్యమని వారికోసం 33% రిజర్వేషన్ అమలు చేసి చట్టసభల్లో మూడో వంతు స్త్రీలు ఉండాలని సంకల్పంతో చాలామంది స్త్రీలకు తెలుగుదేశం పార్టీలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక పదవులు అందించి స్త్రీలకు సముచిత స్థానాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే ఉందని పేర్కొన్నారు. మన కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ సెంట్రల్ ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్ ఒక స్త్రీ అని బిజెపి సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా ఒక ఎంపీగా దగ్గుబాటి పురందరేశ్వరి గుర్తించి అనేక ఉన్నత పదవులు అందించే గౌరవించారని పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమాజంలో పురుషుల తో పాటు స్త్రీలకు సమానత్వాన్ని అందించి సభ్య సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చిందేందుకు మన భారత రాజ్యాంగ మేధావులు చేసిన కృషి ఫలితమే నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళలు రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి సంపత్ కుమారి, మూడో వాడు కాన్సర్ ప్రశాంతి, 23వ వార్డ్ కౌన్సిలర్ జ్యోతి తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ముదిగల జ్యోతి, మాజీ కౌన్సిలర్ బలే నాగమణి, సుశీలతోపాటు లత, శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

## కల్లం బండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ గ్రామ సమీపంలో అనంతపురం బళ్లారి జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీ కల్లం బండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు శనివారం ఆంజనేయ స్వామి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. ఉదయాన్నే స్వామివారికి పంచామృతాభిషేకం, వివిధ పుష్పాలతో అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకుని స్వామి ఆశీర్వచనం తీసుకున్నారు. తదుపరి సాయంత్రం ఆంజనేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. ఆలయము నుంచి స్వామివారిని ప్రధాన రహదారి వెంబడి ముష్టూర్ గ్రామం వరకు ఊరేగించారు. ఉత్సవ మూర్తిని తిరిగి గుడి చెంతకు చేర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తుడు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో సైన్స్ కిడ్స్ ఎంపోరియం అవార్డుల ప్రదానోత్సవం

### విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నతులుగా ఎదుగుతారు

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

### విద్యార్థులను అభినందించిన యస్ఐ శివ, విశ్రాంతి ఉపాధ్యాయలు సిరిపురం నాగరాజు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ కిడ్స్ ఎంపోరియం - 2025 సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రాజెక్టులు అద్భుతంగా ఉన్నాయని, విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నతులుగా ఎదుగుతారని ఎస్ఐ శివ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ కిడ్స్ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ శివ, విశ్రాంతి ఉపాధ్యాయ నాగరాజు పాల్గొన్నారు. మొదట సైన్స్ కిడ్స్ ఎంపోరియం -2025లో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి, విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు నమూనాలు అద్భుతంగా ఉన్నాయంటూ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎస్సై, ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే మేధావులుగా తయారై, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. నేడు సాంకేతికపరంగా అభివృద్ధి చెందడంతో ప్రయోగాల పట్ల పిల్లలు ఆసక్తి పెరిగిందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను ప్రయో గాల వైపు మళ్లించిన సన్ రైజర్స్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువు పట్ల తల్లిదండ్రు లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం సైన్స్ కిడ్స్ ఎంపోరియం - 2025 కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం, బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, ఉపాధ్యాయుడు సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, ఎర్రిస్వామి, మమత, రషీద, నాగవేణి, శిరీష, మాలశ్రీ, సుకన్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే ఆ ఇల్లు మొత్తంగా అభివృద్ధి చెందడమే కాకుండా సమాజం కూడా ప్రగతిపథాన వెళ్తుందన్నారు. ఒకవైపు భార్యగా, తల్లిగా, గృహిణిగా పాత్ర పోషిస్తూనే... మరోవైపు ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఏ మాత్రం పురుషులకు తీసిపోని సేవలు అందిస్తుండటం అమోఘమన్నారు. పోలీసుశాఖలో మహిళా సిబ్బంది పాత్ర కూడా ప్రాధాన్య తగా పరిణమించిందన్నారు. గతంలో రిసెప్షన్ లు, స్టేషన్లకు పరిమితమైన మహిళల విధులు ప్రస్తుతం అన్ని విభాగాల్లో కీలకంగా మారాయన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు పెద్ద పీట వేశామన్నారు. ప్రతీ పోలీసుస్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళా పోలీసు సిబ్బంది ఈ డెస్క్ లలో అందుబాటులో ఉంటూ మహి ళల సమస్యలకు సత్వర పరిష్కా రం లభించేలా కృషి చేస్తున్నా మన్నారు. ఏదేని సమస్యపై పిటీషన్ అందజేసేందుకు పోలీ సు స్టేషన్‌కు విచ్చేసే మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా వారి బాధలు చెప్పుకునేలా ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు తోడ్పాటు అందిస్తున్నాయని తెలియ జేశారు. అంతేకాకుండా... షీటీమ్స్ ద్వారా మహిళలు/ అమ్మాయిల భద్రతకు భరోసా కల్పిస్తున్నామన్నారు. విద్యా సంస్థలకెళ్లి మహిళా చట్టాలుపై అవగాహన చేయడం...ఈవ్ టీజర్లను నిఘా వేసి పట్టుకోవడం... అకతాయిల కు కౌన్సెలింగ్ చేయడం... లాంటి విధులు చేస్తున్నారన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని గుర్తించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారిని ప్రగతి పథంలో నడిపిస్తూ వారి గౌరవాన్ని వారికి ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత వారం రోజులుగా జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు పోలీస్‌శాఖ ఉమెన్ సేఫ్టీ గురిం చి నిరంతరం కృషి చేస్తోం దని... మహి ళలకు మరింత రక్షణ కల్పిం చాలని ఈ రోజు ప్రకాశం జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రి గారు శక్తి పేరున ఒక మొబైల్



అప్లికేషన్ కూడా లాంచ్ చేస్తున్నారన్నారన్నారు. పోలీస్ శాఖ ఎల్లవేళలా మహిళ సంరక్షణకు కట్టుబడి ఉంటుందన్నారు. అనంతరం గత వారం రోజుల నుండీ జిల్లాలో నిర్వహించిన మహిళా సాధికారత వారోత్సవా ల్లో జరిపిన వ్యాసరచన, పెయింటింగ్, వక్తృత్వపు పోటీలలో ప్రతిభ కనపరిచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన 09 మంది వివిధ పాఠశాలల విద్యార్థినులకు జిల్లా ఎస్పీ గారు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

**కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కుని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

**ర్యాలీ నిర్వహణ :** మహిళల సాధికారతకు అందరూ కలిసికట్టుగా శ్రమించి సేవలందిద్దామని పిలుపునిస్తూ జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ పి.జగదీష్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ ముఖ ద్వారం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ , అంబేద్కర్ కూడళి, వై జంక్షన్ ల మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాలలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సై లు, ఆర్ ఎస్సై లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, మహిళా పోలీసు స్టేషన్ సిబ్బంది, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీపురం గ్రామ శివారులో 63వ జాతీయ రహదారి ప్రక్కన రవి (35)అనే వ్యక్తి అనుమానాస్పందగా మృతి చెందారు. కుటుంబీకుల కధనం మేరకు గుంతకల్లు పట్టణంలో ఉమమహేశ్వర్ కాలనీ కి చెందిన రవి తాపీ మేస్రీగా పనిచేస్తు జీవనం చేస్తుండేవారన్నారు. మృతినికి బార్య కూతురు, కుమారుడు ఉన్నాట్లు తెలిపారు. కాగా మృతిని భార్య గత ఆరు నేలల క్రితం ఇళ్లు వదిలి వేళ్లినట్లు వారు తెలిపారు. ఈ సంఘటన ప్రమాదపుషాత్తు లేదా హత్య చేశారా అన్న విషయం పోలీసులు విచారణ లో తెలియల్సి వుంది. ఈ సంఘటన పై గుత్తి సిఐ వేంకటేశ్వర్లు, ఎస్ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## త్రాగునీటి శాశ్వత పరిష్కారానికి

# ఎమ్మెల్యే కృషి

**-రూ.25 లక్షల నిధులతో పైపులైన్ ఏర్పాటు**

**-సమస్య పరిష్కారంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**



**యాడికి మేజర్ న్యూస్ :** త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. యాడికి మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామంలో శనివారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. గ్రామంలో త్రాగునీటి సమస్య కు స్వస్తి పలకడానికి 25 లక్షల తో చేపడుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరగా పైప్ లైన్ పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.త్వరలోనే మీ ఇంటి వద్దకు త్రాగునీరు వస్తుందని పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రజలకు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఈ రాజగోపాల్ రెడ్డి, యాడికి ఏఈ, క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో ఏ మహిళ కూడా మరణించకూడదు

▸▸ మొదటి పేజీ తరువాయి

పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గ ప్రజలు నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. నేను నామినేషన్ వేసే సమయంలో కూడా ఏడు మందిని చంపారని.. ఆ శవాల మధ్యనే నేను ముందుకెళ్లాల్సి వచ్చిందన్నారు. అప్పటి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. మంత్రిగా కూడా పని చేశానన్నారు. నా జీవితంలో ఎదుర్కొన్న ఇబ్బందులు మరొకరికి వచ్చి ఉంటే ఇదంతా వదిలేసి వెళ్లిపోయేవారన్నారు. కానీ నమ్ముకున్న ప్రజల కోసం అన్నీ భరించి ముందుకెళ్తున్నానన్నారు. మీరు కూడా జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ముందుకే వెళ్లాలన్నారు. ఒ?కప్పుడు పురుషుడు లేకుండా ఏ పని చేయలేని మహిళలు.. ఇప్పుడు మహిళ లేకుండా పురుషులు ముందుకెళ్లలేని పరిస్థితి వచ్చిందన్నారు. ముఖ్యంగా మహిళలకు సమాన అవకాశాలు ఉండాలని ఆ రోజు ఎన్టీఆర్ పరితపించారని.. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళాభ్యున్నతి కోసం మరింత కృషి చేశారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తున్నారంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. ఇటీవల జిల్లాలో చాలా మంది మహిళలు క్యాన్సర్ బారిన పడి చనిపోతున్న సంఘటనలు బాధ కల్గిస్తున్నాయన్నారు. గతంలో వీటిపై అవగాహన లేక ఇలాంటివి చూసేవారమన్నారు. కానీ వైద్యం ఇంత ఆధునికంగా ఉన్నా క్యాన్సర్ ను ఎదుర్కోలేకపోవడం బాధాకరమన్నారు. ఎక్కువ మంది మహిళలకు వివిధ రకాల క్యాన్సర్లు మూడు, నాలుగు స్టేజిల్లో బయటపడుతున్నాయన్నారు. అందుకే క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకొని మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. మరోవైపు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న అమ్మాయిలు సెల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రేమ, ఆకర్షణకు లోనై మీ భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దన్నారు. హాస్టల్స్ లోని బాత్ రూమ్స్ లో అమ్మాయిలు ప్రసవాలవుతున్న పరిస్థితులు చాలా దారుణమన్నారు. తల్లిదండ్రులు కూడా స్కూళ్లకు, హాస్టల్స్ కి పంపుతున్నాం.. అన్నీ ఇస్తున్నామనే భావనలో ఉండొదన్నారు. మీ పిల్లలు ఏం చేస్తున్నారు.. వారి నడవడిక గురించి మీరే చూసుకోవాలన్నారు. . మహిళలు ఇంటా బయట ఒత్తిళ్లను ఎదుర్కొని రాణించాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యమని పరిటాల సునీత అభిప్రాయపడ్డారు. మరోవైపు పరిటాల నివాసంలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పరిటాల శ్రీరామ్ తన మాతృమూర్తి సునీతమ్మ గారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి సమాజంలో మహిళల సేవలు మహోన్నతం

**● సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ● కేక్ కట్ చేసి మహిళా ఉపాధ్యాయులకు పంచిన ఎస్ఐ శివ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సమాజంలో మహిళలు వివిధ రంగాల్లో అందిస్తున్న సేవలు మహోన్నతమైనవని ఎస్ఐ శివ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరెస్పాండంట్ మారెన్న ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై శివ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎన్నో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళల యొక్క సేవలను గుర్తిస్తూ ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామ న్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ ను కట్ చేసి మహిళా ఉపాధ్యాయులకు పంచారు. ఇంత మంది మహిళల మధ్య మహిళా దినోత్సవాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎస్ఐ శివ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి జిల్లా ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, కల్పన, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, ఎర్రి స్వామి, మమత, రషీద, నాగవేణి, శిరీష, మాల శ్రీ, సుకన్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై కొరడా ఝుళిపించిన పోలీసులు

**అక్రమంగా ఓ తోటలో నిలువచేసిన ఇసుక డంపును సీజ్ చేసిన పోలీసులు**

**టిప్పర్ల ద్వారా కర్ణాటకకు రాత్రికి రాత్రికి తరలించి సొమ్ము చేసుకుంటున్నా కూటమి నాయకులు**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అనడంలో సందేహం ఏమీ లేదు. ఇసుకాసురులు కర్ణాటక కు తరలించేందుకు ఇసుక డంపింగ్ లో ఖాళీ ప్రదేశాలలో తోటల్లో నిలువచేసి రాత్రికి రాత్రికి కర్ణాటక తరలించే ప్రయత్నంలో భాగంగా పట్టుబడిన ఇసుక డంపును రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు శనివారం సీజ్ చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. కూటమి నాయకులు మండలంలో విచ్చలవిడిగా ఇసుకను మండలంలో హిరేదాహాల్, పలుచోట్ల కాళీ ప్రదేశాలలో విచ్చలవిడిగా ఇసుక దంపును కూటమి నాయకులు దంపులు చేసుకుని బళ్లారికి ఒక్కొక్క రూ. 30 వేలు చొప్పున టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఉదయం నుంచి మండలంలో బాధనహల్ హాగరి నుంచి ట్రాక్టర్ల ద్వారా తమకుండే పరిధిలో తోటల్లో కానీ, ఖాళీ ప్రదేశంలో దంపు చేసుకుంటూ రాత్రికి రాత్రి కర్ణాటకలోనే ఓ బ్రోకర్ని పట్టుకుని ఈ దందా అంతా కొనసాగుతోంది. అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రం ఉండడం తో విచ్చలవిడిగా ఇసుకాసురులు బరితెగిస్తున్నారు. పలుమార్లు పోలీసులు హెచ్చరించిన పట్టించుకోకుండా దొంగే దొంగ అన్నట్టుగా చందంగా వ్యవహరిస్తున్న కూటమి నాయకులకు చందంగా కనిపిస్తుందంటూ ఇసుక దందా కనిపిస్తుంది అంటూ మండలంలో పలువురు బహిరంగంగా విమర్శిస్తు న్నారు. ముఖ్యంగా





మండలంలో ఈ ఇసుక దందా అంతా మండలంలో హిరేదాల్ సమీపంలో ఓ నాయకుడు దందా నడిపిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగంగా ఆ నాయకుడు చెప్పిన వేదంగా చందంగా పలువురు వ్యవహరిస్తున్నారని అధికారులు తీరుపై పర్యవేక్షణ కొరవాడిందని ఈ దందాకు ఆ నాయకుడే బాధ్యత తీసుకుంటున్నాడని పలువురు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుకను ఇసుకసురులు బరితెగించి మండలంలో ఎక్కడ చిక్కెక్కడ ఖాళీ ప్రదేశాలలో విచ్చలవిడిగా దంపు చేసి లక్షల్లో ఆదాయం ఆర్జిస్తున్నారు. ఇలా మండలంలో ఇసుకసురులో బరితెగించడానికి ఈ ఇసుకడంపులే కారణం అనడంలో సందేహం ఏమీ లేదు. కర్ణాటకలోనే పలువురు వ్యక్తులను ఏజెంట్లుగా పెట్టుకుని ఒక్కో టిప్పర్ కు రూ. 10000 నుంచి 15000 వరకు వాళ్లకు కమిషన్ అందజేస్తూ ఈ దందాకు తెర లేపుతున్న మండలంలో ఓ నాయకుడు తెర అంతంత మాత్రమే ఉండడంతో అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇదంతా ఇలాగే కొనసాగిస్తారా లేక అనేది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు రాత్రిపూట కర్ణాటకలోని బళ్లారికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా కూటమి నాయకులు లక్షల్లో అర్జించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెళ్లి వెతుతున్నాయి. మండలంలో ఓ నాయకుడికి ఇసుకసురులది పట్టం కట్టినట్లు కూటమి నాయకులకు గుసగుసలాడుకుంటున్నారు. ఆ నాయకుడు కనుసన్నల్లోనే రాత్రి వేళలో కర్ణాటక ఒక తరలిస్తున్నట్లు నిఘవర్గాలు తెలుపుతున్నాయి. ఈ దందా ఇంకెన్నాళ్లు కొనసాగుతుందే వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది.



# ప్రసాదు ఇది ఎలా సాధ్యం?

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ గెలిచి ఏడాది కూడా పూర్తి కాకనే తనదైన రీతిలో అభివృద్ధి కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. అనంతపురం అర్బన్ పరిధిలో తన కంటికి కనిపించే చిన్న చిన్న రోడ్ల మరమ్మతులు మొదలు ప్రజా సమస్యలు ప్రతిదీ స్పందిస్తూ ముందుకెళ్తున్నారు. అయితే కొన్నింటి విషయంలో ఆయన అడుగులు వెనుకకు ముందుకు తడబడుతూ తప్పటడుగుల వలె కనిపిస్తున్నాయి.







నడిమి వంక వద్ద 30 అడుగుల అప్రోచ్ రోడ్డు ఆక్రమణ ఇలా

- నడిమి వంక మరువంక అప్రోచ్ రోడ్డు అడుగడుగునా అక్రమణే
- కాగితాలకే పరిమితమైన అధికారుల నోటీసులు
- ఆ రూ. 80కోట్ల నిధులు మంజూరైన వినియోగం ఎలా?
- ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ నిధుల కోసం అర్బన్ ఎమ్మెల్యే ప్రయత్నాలపై భిన్నాభిప్రాయాలు

**అనంతపురం, మేజర్ న్యూస్**

### మచ్చుకు ఒకటి..

అనంతపురం

అర్బన్ అభివృద్ధిలో భాగంగానే నడిమివంక, మరువంక ప్రొటెక్షన్ వాల్‌కి నిధులు ఇవ్వాలని ఆయన మంత్రుల వద్ద ప్రదర్శిస్తున్న విశ్వ ప్రయత్నాలు మాటల్లో చెప్పలేం. రెండు రోజుల కిందట అమరావతిలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి ఆ రెండు వంకలకు సంబంధించిన ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం కోసం ఓ రూ,. 80కోట్ల నిధులు ఇవ్వాలని కోరడం జరిగింది. అది కూడా ఆ రెండు వంకల రక్షణ గోడ నిర్మాణానికి అంటూ ఆ విన్నపంలో లిఖితపూర్వకంగా విన్నవించుకున్నాడు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడం విశేషం. ఇదిలా ఉంటే మాస్టర్ ప్లాన్ ప్రకారం నగరంలోని నడిమి వంక, మరువవంకకు అటు ఇటు రెండు వైపులా దాదాపు 30 అడుగుల అప్రోచ్ రోడ్డు ఉండాల్సి ఉంది. సంబంధిత శాఖల అధికారుల సరైన పర్యవేక్షణ లేని కారణంగా ప్రస్తుతం ఆ రెండు వంకలకు సంబంధించిన అప్రోచ్ రోడ్లు పూర్తిగా ఆక్రమణకు గురయ్యాయి. ఆక్రమించిన వారిలో ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేకుండా ఆఖరికి కూటమి పార్టీలోని పలువురు దిగువ శ్రేణి నేతలు సైతం ఉండడం విశేషం. మొదట ఈ ఆక్రమణలు తొలగించిన తరువాతే ఏ ప్రొటెక్షన్ వాలైనా సాధ్యమంటూ నగరంలోని పలువురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆక్రమణలు తొలగించకుండా ఆ రెండు వంకల పైన ప్రొటెక్షన్ వాల్ ఎలా సాధ్యమంటూ తమ అభిప్రాయాలు నగర ప్రజలు తెలియజేస్తున్నారు. అయితే ఆ ఆక్రమణలు తొలగించాలని మూడు నెలల కిందట రెవెన్యూ, నగరపాలక, ఇరిగేషన్ మూడు శాఖల అధికారులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నోటీసులు కూడా అందజేశారు. అయితే జారీ చేసిన నోటీసులు కాగితాలకే పరిమితం కావడం తప్ప ఏ ఒక్క ఆక్రమణను కూడా టచ్ చేసిన దాఖలాలు లేవన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరి ఈ విషయంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఏ విధంగా స్పందిస్తారో, ఆ రూ. 80 కోట్లు మంజూరు అయితే వాటిని ఆక్రమణలు తొలగించకుండా ప్రొటెక్షన్ వాల్ ఎలా నిర్మించి, ఎలా ఖర్చు చేస్తారో అన్నది వేచి చూడాల్సి ఉంది.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళబ్ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశిష్ట అర్చనలు, శేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీసమేత స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి ఉత్సవమూర్తులను భాజా, భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు . తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి భక్తుల దర్శనార్థం ఉత్సవములు ఆలయ ముఖ మండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బసవేశ్వర వాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరుడు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు ఉత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు శనివారం రాత్రి బసవేశ్వర వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయాన్నే అర్చకులు విరూపాక్షయ్య గవి సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు జరిపారు. గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ రాణి పర్యవేక్షణలో ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కల్యాణ స్వామి ఆధ్వర్యంలో చంద్రమౌళీశ్వర స్వామి మూలమూర్తిని అందంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తిని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి బసవేశ్వర వాహనంపై కొలువు దీర్చారు. అక్కడ ప్రత్యేక పూజలు జరిపి బసవేశ్వర వాహనంపై కొలువైన స్వామి వారిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. గ్రామోత్సవంలో గవి గజలక్ష్మి ( ఏనుగు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బసవేశ్వర వాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. తదుపరి స్వామి వాహనాన్ని గవి మఠం ప్రాంగణం వద్దకు చేర్చారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు నాగన్న గౌడ్, నిరంజన్ గౌడ్, మోపిడి చంద్రశేఖర్, ఆమిద్యాల యోగేష్ గౌడ్, చీకుల గురికి బొజ్జప్ప, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, గణేష్, కరిబసి, మహేంద్ర గౌడ్, రుషింద్ర, పాల్తూరు శంకర్, రాజశేఖర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పోలీసు జాగిలం డాలీ సేవలు మరువలేనివి

### - ఎస్పీ పి.జగదీష్
### - 11 ఏళ్ళు జిల్లా పోలీస్ శాఖకు సేవలు
### - డాలీకి సన్మానం, హ్యాండ్లర్‌కు మెమొంటో అందజేత



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పోలీసు జాగిలం డాలీ జిల్లా పోలీసుశాఖకు అందజేసిన సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. గత 11 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖకు సేవలందించిన డాలీ ఈరోజు పదవీ విరమణ పొందింది. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా డాలీకి సన్మానం చేశారు. హ్యాండ్లర్ నాగభూషణను అభినందించి మెమొంటో అందజేశారు. 2014 సంవత్సరంలో 6 నెలల వయస్సు ఉన్నప్పుడు ఈ జాగిలాన్ని అనంతపురం జిల్లాకు కేటాయించారు. హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, తదితర నేరాల ఛేదింపులో క్రియాశీలక పాత్ర పోషించి జిల్లా పోలీసు అధికారులకు తోడ్పడింది. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, బాబు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, బాబ్జాన్ , డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి సూర్య నారాయణ, హ్యాండ్లర్ నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ స్వీపర్లను టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మిదేవి, కూటమి నాయకులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షులు ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, ఏపీ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, ఎం పీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ టీటీ రమణారావు, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, నాయకులు నాగి రెడ్డి, సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.

## పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభం తప్పిన పెను ప్రమాదం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వీ సినిమా థియేటర్ వద్ద శనివారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. సినిమా థియేటర్ సమీపంలో ఓ భవనం కు సంబంధించిన గోడను కూలుస్తుండగా ఒక్కసారిగా గోడకూలి విద్యుత్ పోల్ మీద పడడంతో పోల్ పక్కకి ఒరిగింది. దీంతో ఒక్కసారిగా పెను ప్రమాదం తప్పింది. అక్కడ ఉన్నవారు పెద్ద ఎత్తున కేకలు పెట్టారు. ఎలాంటి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బాలామృతంతో కేక్ తయారీ ప్రత్యేక ఆకర్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా స్థాయి మహిళ దినోత్సవం లో ప్రత్యేక ఆకర్షణ గా బాలమృతం తో కేక్ తయారు చేసారు. జిల్లా కేంద్రం లోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయం లోని ఎన్టీఆర్ ఆడిటోరియం లో నిర్వహించిన జిల్లా స్థాయి మహిళ దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నగరంలోని రాణీ నగర్ కు చెందిన అంగన్వాడి కార్యకర్త లక్ష్మీనరసమ్మ ప్రత్యేకంగా బలామృతంతో కేక్ తయారు చేశారు. ఇలా ప్రభుత్వం అందించే నాణ్యమైన వాటితో ఎంతో రుచికరమైన వాటిని తయారు చేయడం సృజనాత్మకతలో భాగమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రత్యేకంగా ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నేతృత్వంలో కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆమెకు చేయూతనందించారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### - అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళు శిల్ప



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాజ్యాంగం కల్పించిన చట్టాలను సద్వినియోగం చేసుకుని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప మహిళలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెప్మా ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం నుండి వినాయకసర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ ఔన్నత్యాన్ని గుర్తించి, మహిళా అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లింగవివక్షతను విడనాడాలని ఆమె తెలిపారు. మహిళ లేనిదే ప్రపంచ మనుగడ లేదని, ఇప్పటికే చైతన్యం పొంది వివిధ రంగాల్లో రాణిస్తున్న స్త్రీ మూర్తిని గౌరవించి ప్రోత్సాహించాలని ఆమె కోరారు. అలాగే ఆడపిల్లలను తక్కువగా చూడకుండా కొడుకులతో సమానంగా పెంచాలని, బాలికా విద్యను ప్రోత్స హించాలని, ఆడపిల్ల బరువు దించుకోవాలని బాల్య వివాహాలు చేసి, వారి జీవితాల్లో చీకట్లు కమ్ముకునే నిర్ణయాలు మానుకోవాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాణిస్తూ మహిళలు మహరాణులుగా వెలుగొందుతున్నారని కొనియాడారు. రాజ్యాంగం ప్రకారం మహిళా చట్టాలను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. లింగవివక్షతను విడనాడి, ప్రభుత్వం కల్పించిన చట్టాలను సద్వినియోగం చేసుకుని, తమని తాము రక్షించుకుంటూ అవగాహనతో ముందడుగు వేయాలని ఆయన మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, శారద, శ్రీలక్ష్మి, మెప్మా సీఈఓలు, ఆర్పీలు, కౌన్సిలర్లు సంజీవ, చన్నవీర, గోవిందరాజులు, వార్డు ఇంచార్జి పొరాళు శివ, అర్బన్ సీఐ జయానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంట్ నిర్మాణానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపీ నాయకులు శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పాముురాయి రఘులు హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కంపల్లి పంచాయితీలోని ఎస్సీ కాలనీ, ధర్మబిక్షం కాలనీ, వైఎస్ఆర్ కాలనీ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు స్థానికులు విన్నవించారన్నారు. పార్టీ యువ నాయుకలు పరిటాల శ్రీరాములు, పరిటాల సిద్ధార్థ్ వెంటనే చొరవ తీసుకుని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల సౌక్యర్థం వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం హర్షనీయమని తెలిపారు. త్వరలోనే వాటర్‌ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి పంచాయితీ టిడిపి నాయకులు అంజన్‌రెడ్డి, మస్తాన్, నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి ఇమామ్, నాయకులు విష్ణువర్ధన్, ఎంపీటిసీ నాగరత్నమ్మ, లక్ష్మిదేవి, గ్రామ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# రాజీ మార్గాన్ని అనుసరించిండి

### - జాతీయ లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాజీమార్గాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ ముందుకెళ్ళాలని హిందూ పురం సీనియర్ సివిల్ జడ్జి, రాయదుర్గం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఇంచార్జి చేర్మెన్ ఎం. శ్రీధర్ ప్రజలకు తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గొడవలు వచ్చినప్పుడు ఒకరికొకరు చర్చించుకుని రాజీమార్గంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. అలా కాకుండా చిన్న చిన్న తగాదాలను పెద్దవి చేసుకుని పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగి సమయంతో పాటు ఖర్చులు పెట్టుకుని నష్టపోవద్దని తెలిపారు. అనంతరం జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్సైజ్ 187 కేసులతో పాటు ఇతరత్ర 79 కేసులతో కలిపి 266 కేసులను సెటిల్ చేసినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ కమిటీ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ భాగ్యమ్మకు ఉత్తమ మహిళా సర్పంచ్ అవార్డు



హిందూపురం మేజర్ న్యూస్: ఢిల్లీ లో తాజాగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో హిందూపురం రూరల్ మండలం కిరికెర గ్రామ పంచాయతీ సర్పంచ్ వై ఎన్ భాగ్యమ్మ పంచాయతీ స్వశక్తి అధినేత్రి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో రాష్ట్రం నుండి 6 మంది మహిళ ప్రజా ప్రతినిధులు పాల్గొనగా ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి కిరికెర గ్రామపంచాయతీ సర్పంచ్ వైన్ ఎన్ భాగ్యమ్మ ఒక్కరే పాల్గొన్నారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వై ఎన్ భాగ్యమ్మ మహిళా సాధికారత, ఫ్రెండ్లీ ఉమెన్, గ్రామ పంచాయతీల అభివృద్ధి గూర్చి క్లుప్తంగా ప్రసంగించారు.జాతీయ స్థాయిలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంతో మంది మహిళా మేధావులు పాల్గొన్నారు. వైన్ ఎన్ భాగ్యమ్మ చేసిన ప్రసంగం అక్కడున్న మహిళలను ఎంతగానో ఆకట్టుకుంది.దీంతో కేంద్ర ప్రభుత్వం పెద్దలు స్పందించి కేంద్ర ప్రభుత్వ అవార్డు అందించడానికి ఈమె పేరు ఎంపిక చేశారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో కిరికెర గ్రామపంచాయతీ సర్పంచ్ వై ఎన్ భాగ్యమ్మకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమిషనర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా" పంచాయతీ స్వశక్తి అధినేత్రి' పురస్కార పత్రం అందించి అభినందించారు. (జాతీయ ఉత్తమ ప్రశంస పత్రం, షీల్డ్ ) ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే వై ఎన్ భాగ్యమ్మ జాతీయ ఉత్తమ మహిళా సర్పంచ్ అవార్డు అందుకోవడంతో స్థానిక పంచాయతీ ప్రజలతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులు

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలో బీసీ సంక్షేమ ఈడబ్ల్యూఎస్ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ క్యాంప్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాతమ్మ, గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిలతా, మహిళా నాయకురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, అనసూయమ్మ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ విగ్రహానికి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మహిళలు అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు కల్పించాలని చేసిన పోరాటాల వల్లే ఈరోజు మహిళలు స్వేచ్ఛగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేసుకుని మహిళల్లో అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని పేర్కొన్నారు. మంత్రి సవితమ్మ పెనుకొండ నియోజక వర్గంలో అధికారం ఉన్న అధికారం లేకున్నా అనేక సేవా కార్యక్రమాలు చేసి అన్నా క్యాంటీన్ నైతే నేమి, గర్భనీలకు పౌష్టికాహారం అయితే నేమి, కరోనా సమయంలో నిత్యవసర సరుకులు పంపిణీ అయితేనేమి, నిరుద్యోగులకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇచ్చి వారికి ప్రభుత్వపరంగా ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చే విధంగా మంత్రి సవితమ్మ కృషి కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు పసుపు కుంకుమ జాకెట్ పీస్ అందరికీ అన్న పానీయాలు, మంత్రి సవితమ్మ ఏర్పాటు చేయడం




జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రమణమ్మ, అనసూయమ్మ, చంద్రకాంతమ్మ, అరుణ, హేమలత, సుజాత, శ్రీదేవి, జనసేన సరన్న, జనసేన జయమ్మ, ఎక్స్ ఎంపీపీ అంజనమ్మ, లక్ష్మీదేవి, కుమారమ్మ, రత్నమ్మ, ముత్యాలమ్మ, సువర్ణమ్మ మరియు తెదేపా కూటమి నాయకులు, తెదేపా కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, సిద్దలింగప్ప, నరహరి, మాధవనాయుడు, మాజీ ఎంపీపీలు కేశవయ్య, వెంకట్రాముడు, మాజీ జెడ్పిటిసి లు నారాయణస్వామి, శ్రీనివాసులు, రంగేపల్లి రమణ, డ్వాక్రా రామాంజనేయులు, సమతా ఆదినారాయణ రెడ్డి, సమతా వెంకటేశు లు, త్రివేద, బాబుల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, నారాయణ నాయక్, కమీషనర్ సతీష్ కుమార్, మెప్మా సిఇఓ లు మురళీ కృష్ణ, సాధికాభాను, మెప్మా ఆర్పీ లు, యానిమేటర్స్, సీఐ శేఖర్ ఎస్ఐ వెంకటేశులు మహిళా కానిస్టేబుళు అంగనవాడి టీచర్లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ఇచ్చిన మహిళా హక్కులను సద్వినియోగం చేసుకోండి

**- కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చట్టము ఇచ్చిన మహిళా హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని మెయిన్ రోడ్ సుదర్శన్ కాంప్లెక్స్ లో గల శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాలలో బాలికలు, మహిళా అధ్యాపకులు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాలికలకు కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్విజ్ పోటీలను కళాశాలలో నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం వారు




మాట్లాడుతూ నేడు మహిళలు దేశవ్యాప్తంగా అన్ని రంగాలలో రాణించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాదని, చదువులు ఎవ్వరు దొంగిలించలేరని వారు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా ఆడపిల్లలను ఉన్నత స్థాయి వరకు చదివించే బాధ్యతను స్వీకరించినప్పుడే విద్యార్థినీలకు సరి అయిన న్యాయం చేకూర్చిన వారు అవుతారని తెలిపారు. ప్రస్తుత సమాజం పోటీల్లో చదువుకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని, నేటి కళాశాల బాలికలు టీవీలను, సెల్ ఫోన్ లను దూరంగా ఉంచుతూ చదువు అభ్యసనకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతి పూజోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక క్రీస్తు జ్యోతి పాఠశాలలో 10వ తరగతి విద్యాభ్యాసం అభ్యసిస్తున్న విద్యార్థులు శనివారం ఘనంగా సరస్వతి పూజోత్సవం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎంఈఓ ఆంజనేయ నాయక్, పాఠశాల కరస్పాండెంట్ అనిల్ హెచ్ఎం ప్రసాద్, సరస్వతి విద్యా మందిర్ హెచ్ఎం రామకృష్ణారెడ్డి, విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున తదితరులు ముఖ్యులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధి చెందాలని ఉపాధ్యాయులు విద్యార్థులు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పాఠశాల దినదినాభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**బత్తలపల్లి మేజర్ న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరసింహనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత సమాజంలో వారి పాత్ర ,ప్రాముఖ్యతలపై వారు ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాల్లో సాధిస్తున్న విజయాలను కొనియాడారు మహిళ హక్కులు భద్రత, ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు మహిళా సాధికారతకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహనాయుడు, ఏవో శ్రీనివాసులు, ఎమ్మార్వో స్వర్ణలత, జడ్పిటిసి కోటి సుధా, ఎంపీపీ బగిరి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# కందులు కొనుగోలు చేసి రైతులను ఆదుకోండి

**రొద్దం, మేజర్ న్యూస్ :** కందులు కొనుగోలు చేసి కంది రైతులను ఆదుకోవాలని తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు మార్క్ ఫెడ్ అధికారులను కోరారు.బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం ఆర్ మరపల్లి వద్ద కంది కొనుగోలు కేంద్రాన్ని తెదేపా నాయకులు పరిశీలించారు. రైతులు పడుతున్న కష్టాలను చూసి కందులు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, పి చంద్రమౌళి, పుల్లప్ప చౌదరి, టైలర్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు చెన్నకేశవులు, చంద్రశేఖర్, అక్బర్, వీరాంజనేయులు, వాల్మీకి చంద్ర, మాజీ సర్పంచ్ అశ్వత్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయినులకు సన్మానం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పెనుకొండ గర్ల్స్ హై స్కూల్ నందు ఏపిటిఎఫ్ సంఘం తరపున లక్ష్మి నరసమ్మ




అధ్యక్షతన, జిల్లా అధ్యక్షుడు కోదూరు శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిలర్ మల్లికార్జున, పూర్వపు స్టేట్ కౌన్సిలర్ జవాజీ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం మండలాలలో పనిచేస్తున్న సుమారు 70మంది ఉపాధ్యాయినులతో సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల పదవి విరమణ చేసిన రాజేశ్వరి, ఉషా బాయి, ఇందిరమ్మ తదితర ఉపాధ్యాయినిలను సత్కరించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కోదూరు శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయునిలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పెనుకొండ ఏపీటీఎఫ్ అధ్యక్షుడు వెంకటరమణ నాయక్, రొద్దం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, చంద్రమౌళి, సోమందేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర, సంజీవ రాయుడు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోర్టులోని మహిళా న్యాయవాదులతో పాటు కోర్టు న్యాయవాదులు జడ్జి గీతా వానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం జడ్జి గీతావని మాట్లాడుతూ నేడు దేశ, రాష్ట్రస్థాయిలలో మహిళలు అన్ని రంగాలలో తమదైన శైలిలో ఉంటూ దేశ, రాష్ట్ర, సమాజం, కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు మహిళా న్యాయవాదులతో పాటు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు గల చట్టాలను ఉపయోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయి

**- ఇన్నర్ వీల్ సభ్యులు ఐహెచ్ఆర్పిసి సభ్యులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళలకు గల చట్టాలను ఉపయోగిస్తే మంచి ఫలితాలు, చక్కటి న్యాయం జరుగుతుందని ఇన్నర్ వీల్ సభ్యులు, ఐహెచ్ ఆర్ పి సి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామములో గల సచివాలయంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాము ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాల పట్ల అవగాహన తప్పనిసరి అని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ, పరిశుభ్రత, పచ్చదనం పెంచుకోవడానికి తగిన సూచనలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆటల పోటీలు మెడికల్ చెకప్ ను వైద్యులచే చేయించి ఆరోగ్య అవగాహన పట్ల పలు జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలందరూ కూడా చాలా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# రాజీ మార్గమే రాజమార్గం

## లోక్ అదాలత్‌లో 308 కేసులు పరిష్కారం

**-సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జ్ హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ధర్మవరం కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయాల్లో మెగా అదాలతో ఇచ్చిన తీర్పులు తప్పనిసరిగా తుది తీర్పులు అవుతాయని తెలిపారు. ఈ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు, పోలీసులు, న్యాయవాదులు సమన్వయంతో, సహాయ సహకారాలతో విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ లోక్ అదాలతో విడాకుల కేసులు3, బ్యాంకు రుణం కేసులు 2(42 వేల రూపాయలు), ఫ్రీ ఎడ్యుకేషన్ కేసు 01, (రెండు లక్షల రూపాయలు), సీసీ జరిమానాలు 4 (13000 రూపాయలు), ఈ పీ కేసులు 01 (ఒక లక్ష 19 వేల రూపాయలు), భరణం కేసులు 01, భూమి పరిష్కారం కేసులు3, గొడవ కేసులు 126, సారాయి కేసులు 65 (1,91,000 రూపాయలు), ఇసుక రవాణా కేసులు 14 (1,84,000), పేకాట కేసులు 88 (1,50,000 430 రూపాయలు), మొత్తం విరిసి 308 కేసులు పరిష్కారం కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్లా, రంగరాజ బట్టర్, రామాంజనేయులు, శంకరయ్య లతోపాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలు ప్రారంభం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డు, పోలీసు స్టేషన్ పక్కన టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శనివారం టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం కావడంతో ఎండలు మండి పోతున్నాయన్నారు. వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం పామిడికి ఎం తో మంది రాకపోకలు సాగిస్తుంటారన్నారు. వేసవిలో వారికి తాగునీటిని అందించి దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షులు ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, ఏపీ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మిదేవి, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, విభిన్న ప్రతిభావం తుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ టీటీ రమణారావు, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, నాయ కులు నాగిరెడ్డి, సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



అగళి మేజర్ న్యూస్. మండల కేంద్రమైన అగళి విజ్ఞాన భారతి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్నిరంగాల లో పురుషులతో పోటీ పడుతున్నారు. మహిళలు విద్యావంతు లైతేనే ఇది సాధ్య పడుతుంది. ప్రతి రోజు మనల్ని అన్నిరకాలుగా ఆలనా పాలనా చేసింది అమ్మేనని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు చంద్రకళ, కవిత, సన్నమ్మ, నందీష్, గురుమూర్తిలు పాల్గొన్నారు.

## మాలింగప్ప పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే..



అమరాపురం మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల పరిధిలోగల కె.శివరం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మాలింగప్ప కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న అక్కడికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మా లింగప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈరన్నతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ఉచిత ఆన్లైన్ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోండి

### – జిల్లా బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి

శ్రీ సత్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: విజయవాడ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకులు ఆదేశాల మేరకు త్వరలో విడుదల కానున్న డీఎస్సీ కి సంబంధించిన పరీక్షల కొరకు ఆన్లైన్ ద్వారా త్వరలో శిక్షణ ఇవ్వబడునని, ఇందుకోసం అభ్యర్థులు ఈనెల 10వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిక అధికారిణి నిర్మల జ్యోతి తెలియజేశారు. అధికారని మాట్లాడుతూ టెట్ పరీక్షలు అర్హత సాధించిన బిసి, ఈ డబ్ల్యూ ఎస్ వారు దరఖాస్తు చేసుకోవాలని, టెట్ మార్కుల ఆధారంగా ఉచిత శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు. దరఖాస్తు పత్రాలతో పాటు టేట్ పరీక్షలు అర్హత సాధించిన మార్కుల పత్రం, నివాస, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు నకలు, రెండు ఫోటోలను జతపరిచి సత్య సాయి జిల్లా కార్యాలయం నందు అందజేయాలని వారు కోరారు.

## తమ్ముడి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల అందజేత



పరిగి మేజర్ న్యూస్:మండలంలోని పైడేటీ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 52 మంది పదో తరగతి విద్యార్థులకు ప్రజాశక్తి జర్నలిస్టు హరి తమ్ముడు శివప్రసాద్ జ్ఞాపకార్థం ప్యాడ్స్, పేన్స్, ను అందజేయడం జరిగింది. సమావేశంలో హరి మాట్లాడుతూ ఈ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు చాలామంది నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు వారికి సహాయంగా ప్యాడ్స్, పెన్స్ అందించడం జరిగింది. విద్యార్థులు మంచిగా చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ కావాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలకంఠరెడ్డి కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

# మడకశిరలో ఘనంగా మహిళా దినోత్సవం

**మడకశిర మేజర్ న్యూస్:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య , ఆర్,జి, పవిత్ర,ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని ఉపాధ్యాయ భవన్ లో శనివారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రైనీ డిఎస్పి ఉదయ పావని కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేయడం జరిగినది అనంతరం అక్కడికి విచ్చేసిన పలు శాఖలకు చెందిన అధికారులు మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..మహిళా సాధికారత అనే పదం కేవలం మాటలకే పరిమితం చేయక ఆచరణలో ముందుకు పోతు అన్ని రంగాల్లోనూ పురుషులతో పాటు సమానంగా సమాజంలో తమ కంటూ ఓ ప్రత్యేక హెూదాను గుర్తింపును తెచ్చుకుని కీలక పదవుల్లో రాణిస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎన్నో రంగాల్లో కొనసాగుతున్న కూడా ఎన్నో మహిళా రక్షణ చట్టాలు వచ్చిన మహిళలకు మాత్రం రక్షణ లేకుండా పోతుందని అంతేకాకుండా ఎంతోమంది వీర మహిళా మణులు తమ జీవితాలను మహిళల అభ్యున్నతి హక్కులకై పోరాడి వారి జీవితాలనే అంకితం చేసిన వారిని స్మరించుకుంటూ



ప్రతి ఆడపడుచుకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ డీఎస్పీ ఉదయ్ పావని రూరల్ సీఐ రాజకుమార్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు మహిళ నాయకురాలు ఆర్ జి పవిత్ర,ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కె,బద్రిష్,,ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున,,కె,అశ్వత్ నారాయణ,గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ శకుంతల,అంగన్వాడీ, యూనియన్ అధ్యక్షురాలు, శ్రీదేవి, అనిత, కవిత, నాగేశ్వరి, శాకమ్మ, గీత, హాస్టల్, వార్డెన్ సునీత, అక్కమ్మ, రూప,రంగమ్మ, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు సమ్మేళనం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:రైతన్న సమస్యలపై ఆదివారం స్థానిక షాది మహల్ నందు రైతు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర కోఆపరేటివ్ పవర్ అండ్ ఆగ్రో ప్రాసెసింగ్ లిమిటెడ్ అడ్వైజర్ సి బావాజీ , ఎస్. మహబూబ్ బాషా, జయ రామిరెడ్డి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలపై సమ్మేళ కార్యక్ర మాన్ని ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అడ్వైజర్లు చరణప్ప, టి. బి.బసవరాజు, ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. రైతు సోదరులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రేషన్ కార్డులోని సభ్యులకు ఈ కేవైసీ తప్పనిసరి

అగళి మేజర్ న్యూస్: రేషన్ కార్డు లబ్ధిదారులు మార్చి 31 నాటికి ఈ కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయించుకోవాలని సి ఎస్ డి టి భాగ్యమ్మ తెలిపారు. మండలంలోని 26 షాపులకు గాను 236 6మంది ఇప్పటివరకు ఈ కేవైసీ పూర్తి చేసుకోలేదని కావున ఆయా రేషన్ దుకాణాల వద్ద డీలర్ల వద్దకు వెళ్లి వెంటనే ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. లేదంటే రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను వారు కోల్పోతారని ఆమె తెలిపారు. మీ రేషన్ కార్డును ఆధార్ కార్డు లింక్ చేయనివారు కచ్చితంగా ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు .

## కర్ణాటక ఎమ్మెల్యేకు ఆహ్వానం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :హిందూపురం నియోజక వర్గం లోని సోమగట్టు గ్రామంలో ఈ నెల 18న శ్రీ మద్దగిరి లక్ష్మీనరసింహ స్వామిరథోత్సవానికి రావాలని కోరుతూ కర్ణాటక ఎమ్మెల్యే సుబ్బారెడ్డికి టిడిపి నాయకులు శనివారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అని ఎమ్మెల్యేకు వారు పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పారెడ్డి, ఆలయ ధర్మకర్త రామాంజనే యులు, సోమశేఖర్ రెడ్డి, రవి విష్ణువర్ధన్ రెడ్డి , పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ , జిల్లా నెహ్రూ యువ కేంద్ర అనంతపురం , మై భారత్, జన్ శిక్షన్ సంస్థాన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇన్చార్జి జి. శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్ , సెంట్రల్ యూనివర్శిటీ ఫ్యాకల్టీ డా. ఓ . ప్రణతి , జన్ శిక్షణ సంస్థ డైరెక్టర్ సౌధాఘర్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. లహరి , రాష్ట్రపతి అవార్డు గ్రహీత బీసాటి జీవన్ కుమార్ , డాన్స్ మాస్టర్ హరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మాధవ గురుకులంలో గోపూజ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని మాధవ గురుకులంలో బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయదారుల కమ్యూనిటీ సభ్యులు కలిసి గోమాతకు పూజ నిర్వహించారు. అనంతరం, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గురుకులకు దేశీయ గోవును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశీయ గోమాత పాల సేవనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు, గోవుల పరిరక్షణకు ప్రోత్సాహం కల్పించేందుకు మేము ఈ గోవును మాధవ గురుకులకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థు లకు గోవుల సంరక్షణ, వాటి ఉపయోగాలు గురించి అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో యూనివర్సల్ లైవ్ స్కూల్ వ్యవస్థాప కులు విశ్వం మాస్టర్, నేటి అమరావతి 360 వ్యవస్థాపకుడు దినేష్ కుమార్,కళ్యాణి, రాయలసీమ నేచురల్స్ వ్యవస్థాపకులు కిషోర్ కుమార్, జి. కవిత, పల్లె భాగ్యమ్మ, హానిష, గానవీక , మాధవ గురుకుల నిర్వాహకులు విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళల పాత్ర అమోఘం

### – తహసీల్దార్ శోభా సువర్ణమ్మ

తనకల్లు, మేజర్ న్యూస్ : సమాజ మనుగడకు మహిళ పాత్ర అమోఘమని తహశీల్దార్ శోభా సువర్ణమ్మ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని చీకటిమాని పల్లి అంగన వాడి కేంద్రంలో గందోడి వారిపల్లి, కొక్కంటి సెక్టార్ల అంగన్వాడి కార్యకర్తలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు.. మహిళా విద్యావంతురాలు అయితే కుటుంబమంతా విద్యావంతులను తయారు చేయవచ్చు అన్నారు. పట్టుదలతో క్రమశిక్షణతో ఉన్న స్థానాలు అధిరోహించాల న్నారు. ఆట పోటీలలో గెలుపొందిన అంగన్వాడి కార్యకర్తలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం తహశీల్దార్ శోభా సువర్ణమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవి లకు దుశ్యాలవ,పూ లమాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## – కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ





**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రపంచంలో ఏ దేశంలో లేనివిధంగా భారత రాజ్యాంగం మహిళల హక్కులను కాపాడడంలో శక్తివంతమైన పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ 2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ, హాజరై భారీ కేక్ ను కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని జిల్లాలో మహిళల భద్రతకు పోలీస్ శాఖ పెద్దపీట వేస్తుందన్నారు. మానవ హక్కుల కంటే మహిళా హక్కులకు భారతదేశ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అధిక పని ఒత్తిడి వల్ల మహిళలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారాని ఆందోళన వ్యక్తం చేశారు. క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులబారిన పడుతున్న నేపథ్యంలో మహిళలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ల పరిధిలో 73 మంది మహిళా కానిస్టేబుళ్లకు వృత్తిపరంగా త్వరలో పలు రకాల శిక్షణ ఇస్తామన్నారు. పోక్సో, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన శక్తి యాప్ మహిళల భద్రత విషయంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జిల్లాలోని మహిళలందరి చేత ప్రతి పోలీస్ స్టేషన్లో హెల్ప్ డెస్క్ నిర్వహిస్తున్నామని మహిళ పోలీసులు సిబ్బంది ఈ డెస్క్‌లో అందుబాటులో ఉంటూ మహిళల సమస్యలకు సత్వరం పరిష్కారం లభించేలా కృషి చేస్తున్నామన్నారు. గత వారం రోజులుగా జిల్లాలో మహిళా సాధికారత మహోత్సవాలు నిర్వహించి జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా లో పోలీస్ శాఖ ఎల్లవేళలా మహిళ సంరక్షణకు కట్టుబడి ఉంటుందన్నారు. అనంతరం జిల్లాలో ఉన్న మహిళ పోలీసులకు మ్యూజికల్ చైర్ , ఆటలు పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి ఎస్పీ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు విజయకుమార్ , ఆదినారాయణ, శ్రీనివాసులు, ఎస్పీ సీఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, సి లు, ఇందిర, సునీత, సురేష్, ఆర్ఐలు మహేష్ ,వలి, ఆర్ఎస్ఐలు వీరన్న ప్రదీప్ సింగ్, వివిధ కళాశాల విద్యార్థులు మహిళలు బాలికలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బ్రాహ్మణపల్లి శ్రీనివాస ఫంక్షన్ హాలు నందుజ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి, డిఆర్డిఏ పిడి నరసయ్య డిపిఓ సమత, డిఎంహెచ్వో ఫిరోజ్ బేగం, మెప్మా అధ్యక్షురాలు పద్మావతి, జిల్లా మహిళ సమైక్య అధ్యక్షురాలు రాజేశ్వరి, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు మైనార్టీ తీరిక ముందే పెళ్లిళ్లు చేస్తున్నారనీ జిల్లా లో ఎక్కడ బాల్య వివాహాలు జరుగకుడా గ్రామంలోని ప్రతి ఒక్క మహిళా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని కోరారు. బాల్య వివాహ ల వలన ఫలితంగా బాలికల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మాతృ మరణాల సంఖ్య కూడా పెచ్చరీల్లుతుందనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులు సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ సహకారాలపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాక అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థిక ఎదుగుదల, పురోగతి పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతున్నదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలను గౌరవించే దినోత్సవమని, ఒక మగవాడి విజయం వెనుక ఒక తల్లి, చెల్లి అక్క ,కూతురు ఇలా ఎవరో ఒకరు ఉండే ఉంటారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చట్టాల పైన మహిళలకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కుటుంబాన్ని అభివృద్ధి చేయడంలో మహిళల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు అబ్బాయిని, అమ్మాయిని సమానంగా చూడాలని తెలిపారు. బాలికలను రక్షించండి, అబ్బాయిలు జాగ్రత్తగా పెంచండి తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని కొనియాడారు .డిఆర్ డి ఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి కింద రూ. 43 80 మందికి సుమారురూ . రూ.74 కోట్ల మెగా చెక్కును అందించడం జరిగింది. శ్రీనిధి ద్వారా 29 79 మందికి రూ. 29 .79 కోట్లు, మెప్మా ద్వారా 42 05 మందికి రూ. 21. 34 కోట్లు, ఎమ్ ఎస్ ఎంఈ ద్వారా 5 మందికి రూ. 60 లక్షలు, పరిశ్రమల శాఖ ద్వారా ముద్ర స్టాండప్ తదితర పథకాల ద్వారా 59 మందికి. రూ . 4 కోట్లు, పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 160 మందికి రూ. 1 కోటి 15 లక్షల రూపాయల చెక్కులను ఆయా స్వయం సహాయక బృందాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, మెప్మా ప్రతినిధులు, డి ఆర్ డి ఏ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సబికులచే జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కింది

## – అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట





కదిరి, మేజర్ న్యూస్ : డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చి.. వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దక్కిందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించగా.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాం క్షలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు అత్యున్నత గౌరవం కల్పించాలన్న ఆశయంతో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల పేరిట ఇంటి పట్టాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మీ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కుటుంబ కలహాలకు దూరంగా ఉంటూ ఆర్థిక శక్తిగా మహిళలు అడుగులు వేయాలని సూచించారు. అనంత రం పలువురు మహిళలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆర్డీవో వివిఎస్ శర్మ, ఐ సి డి ఎస్ సి డి పి ఓ రాధిక, ఏఈ ధనలక్ష్మి, ఎంఈఓ చెన్న కృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇర్ఫాన్, నాయకులు కేస్ బాహవుద్దీన్, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, మహిళలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తాం

## – ఈ నెల 10న స్వామి వారి కల్యాణోత్సవం

## – ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు మంత్రి నారా లోకేష్ సమర్పణ

## – ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 10న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, కళ్యాణోత్సవానికి రావాలని ఆహ్వానించగా.. మంత్రి నారా లోకేష్ హాజరుకానున్న తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి నారా లోకేష్ ఈ నెల 10న సాయంత్రం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. 2018 లో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే విధానం తీసుకొచ్చారని, అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించడం వస్తోందని తెలిపారు. ఆలయానికి ఆదాయం ప్రస్తుతం కోట్ల లో వస్తోందని, ఇంతటి ప్రశస్తం కలిగిన స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# సైకో ప్రకాష్ రెడ్డి.. నోటికి వచ్చినట్టు మాట్లాడేది కాదు

**-మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే సునీత కౌంటర్**
**-33.32లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సునీత**



**అనంతపురం మేజర్ న్యూస్ :**అధికారంలో ఉండగా పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇచ్చే పనులు చేయకుండా సైకో ప్రకాష్ రెడ్డి ఇప్పుడు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన బాధితులకు మొత్తం 53మందికి 52లక్షల 65వేల రూపాయలు చెక్కులు మంజూరు కాగా ఈరోజు ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 30మందికి 33.32లక్షల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదలకు కష్టం ఉందంటే క్షణం కూడా ఆలోచించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సాయం చేస్తున్నారన్నారు. ఇటీవల రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు అడుగుతున్నారని.. దీనిపై సంబంధిత శాఖ మంత్రిని కలిశామని.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు అందిస్తామన్నారు. మరోవైపు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. నోరు ఉందని.. చేతిలో సెల్ ఫోన్ ఉందని ఏదిబడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. గత ఐదేళ్లలో పేరూరు జలాశయంకు నీరందించే ప్రాజెక్టును అటకెక్కించారని, వర్షపు నీటితో నిండిన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వాటిని విరగగొట్టి మొత్తం నీటిని ఏటిపాలు చేసి ఈరోజు నీతివ్యాఖ్యలు చేస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం రోజున ఒక మహిళాగా చెబుతున్నానని.. పేరూరు ప్రాజెక్ట్ గేట్లు మరమ్మతులు చేయించి, ప్రాజెక్టుకు నీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామని చెప్పి.. రాక్రీట్ సంస్థ పేరుతో దోపిడీ చేసింది నిజం కాదా అని నిలదీశారు. సొంతింటి కలతో ఉన్న పేదల్ని మోసం చేశారన్నారు. తాము ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు కచ్చితంగా ఇళ్లు ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. నీ అవినీతి లెక్కలు కూడా త్వరలోనే తేలుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# మహిళల ఉన్నతి అత్యవసరం

**- కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం భారతదేశంలో మహిళా శక్తి ఎనలేనిది అని, దాదాపుగా అన్ని రంగాలలోనూ మహిళలు ఉన్నత స్థాయిలో ఉండటం చాలా ఆనందదాయకం అని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు శిరీష, ముంతాజ్, విద్యార్థినుల చేత కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటిని పాలించే మహిళలకు దేశాన్ని పాలించటం పెద్ద కష్టం కాదని అందుకు నిదర్శనమే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు అని మన రాష్ట్ర గృహ మంత్రి కూడా మహిళ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను విజయవంతం చేయండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీల సమస్యల మీద ఈ నెల 12వ తేదీన విజయవాడలో మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో మండలంలోని ఉపాధి హామీ కూలీలంతా పాల్గొని విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా నాయకులు నాగభూషణ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ మండల వ్యాప్తంగా చేసిన పనులకు గాని బిల్లులు గాని ఇవ్వడం లేదని ఇప్పటికీ కూలీలు పనులు పోవడానికి సిద్ధంగా ఉన్న అదనపు పని దినాలు కల్పించలేదని దశాబ్ద కాలంగా కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదని, నెలల తరబడి చేసిన పనులకు బిల్లులు బకాయిలు ఉన్నాయని ఉపాధి కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం కూలీలతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శ్రీనివాసులు, రామాంజనేయులు, హరి, తదితరులు పాల్గొన్నారు.

# రజత పథకం సాధించిన శ్రీ సత్య సాయి జిల్లా హాకీ జట్టు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగిన 15వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ పోటీలలో హాకీ సత్య సాయి జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించింది అని, క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం జిల్లా పై3 గోల్స్, సెమీ ఫైనల్ గుంటూరు జిల్లా జట్టు పై 3-1 గోల్స్ తేడాతో గెలుపొంది, ఫైనల్లో తిరుపతి జిల్లా జట్టుపై 6-2 గోల్స్ తో ఓటమి చెంది ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని జిల్లా హాకీ జట్టును హాకీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బివిఆర్ శ్రీనివాసులు, హాకి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకి సత్య జిల్లా సెక్రటరీ, బి సూర్య ప్రకాష్, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్ హాకీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, ఉడుముల రాము తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ జిల్లా చెట్టు ద్వితీయ స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, హాకీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చందు, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, అమునుద్దీన్, కిరణ్, ఇర్షాద్, హాకీ సత్యసాయి జిల్లా కోచ్ హాసేన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోమందేపల్లి చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరందించాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సోమందేపల్లి పెద్ద చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా చెరువును నీటితో నింపాలని రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు హరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం సోమందేపల్లి పెద్ద చెరువు కింద రైతులు వేసిన పంటలను పరిశీలించి రైతులతో పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెరువు కింద సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఉందని 250 మందికి పైగా రైతులు వరి సాగు చేస్తున్నారని ఈ చెరువుపై ఆధారపడి ఎంతో మంది జీవనం కొనసాగిస్తున్నారని,, ఈ చెరువులో ఒక ప్రైవేట్ కంకర మిషన్ కోసం చెరువు భూమిలో రోడ్డు వేశారని వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వం చెరువులోకి నీళ్ళు వదిలే పని చేయలేదని పలువురు రైతులు వాపోతున్నారు. హంద్రీనీవా కాలు ద్వారా చెరువుకు నిర్వహించాలని, వారి యజమానులపై చర్యలు తీసుకోవాలని, ఈ నెల 12వ తేదీన జరిగే మహా ధర్నాకు మండలంలోని రైతులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘ నాయకులు భాస్కర్, సిపిఎంమండల కార్యదర్శి రం గప్ప, నాయకులు రాజగోపాల్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, కిష్టప్ప రామ కృష్ణ, నాగభూషణ, గోవిందప్ప, రైతులు విజయభాస్కర్ పాల్గొన్నారు.

# కాటికాపర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని కాటికాపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, మండల నాయకులు కాటికాపర్లతో కలిసి ఇంచార్జ్ తహసిల్దార్ మారుతికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాటికాపర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని వారికి గుర్తింపు కార్డులు డ్రెస్ కోడ్ పనిముట్లు భూమిలేని వారికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని ముఖ్యంగా కాటికాపర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇల్లు స్థలం ఇంటి నిర్మాణానికి ఆరు లక్ష రూపాయలు ఇవ్వాలని 12:35 జీవో ప్రకారం ప్రతి దళితపేటకు రెండు ఎకరాల స్మశాన స్థలం ఇవ్వాలని స్మశానానికి ప్రహరీ గోడ రోడ్డు బోరు షెడ్డు కరెంటు నీటి తొట్టి సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 11వ తేదీన విజయవాడ నందు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న కాటికాపర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణ, కొండా వెంకటేష్, కిష్టప్ప పాల్గొన్నారు.

# ఆర్డిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పాలసముద్రం ఎస్సీ కాలనీ లోని ఆర్డిటి కమ్యూనిటీ హాల్ నందు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిఏ మనోహర్ (క్లస్టర్ ఇన్చార్జి) పాల్గొన్నారు. అనంతరం డా బిఆర్ అంబేద్కర్, ఫాథర్ విన్సెంట్ చిత్ర పటాలకు పూజ కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ లేనిదే గమనం లేదు, స్త్రీ లేనిదే సృష్టే లేదు అని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేసి, అనంతరం మహిళలతో కలిసి భోజనం చేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళలకు రిజర్వేషన్ కల్పించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు మరింత చేయూత నిచ్చారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ నరసింహారావు, సిఓ నారాయణ స్వామి, శంకర్, గ్రూపు లీడర్స్ దేవమ్మ, సరస్వతమ్మ, టీచర్ రామంజినమ్మ, అనితమ్మతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**-ఐదు మంది అరెస్ట్ 30,060 నగదు స్వాధీనం**

బత్తలపల్లి మేజర్ న్యూస్: ధర్మవరం సబ్ డివిజన్ డిఎస్పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి శనివారం మండల కేంద్రంలోని తంబాపురం గ్రామ పరిసర ప్రాంతాలలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వారి వద్ద పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 30,60 రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు

# మహిళలకు అన్ని విధాలుగా ప్రాధాన్యమిచ్చింది టీడీపీనే

**-మహిళా శక్తి ముందు ఏది నిలబడదు**
**-అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఈ స్థాయిలో భారీ విజయం సాధించిందంటే మహిళలు పెద్ద ఎత్తున ఆశీర్వదించడం వలనేనని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొని నియోజకవర్గ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఉండేలా చేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ వద్ద నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వరకు అంతా మహిళాభ్యున్నతి కోసం పాటుపడుతున్నారన్నారు. చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో మహిళలకు అవకాశం కల్పించారన్నారు. ఇంకా ఈ రిజర్వేషన్ పెంచేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈరోజు టైలరింగ్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి.. కుట్టుమిషన్లు పంపిణీ కూడా చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. మహిళా భద్రత విషయంలో కూడా ఈ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని.. రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా శక్తి ముందు ఏది నిలబడదని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిషే సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం పురుషోత్తం గౌడ్, 25వ వార్డు ఇంచార్జ్ ప్రసాద్ నాయుడు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బీబీ ,స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమైనది

**-మహిళా దినోత్సవం లో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణం ఎన్డిఏ కార్యాలయం నందు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించి, హరీష్ బాబు మహిళలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ తరఫున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "మహిళలు సమాజానికి వెన్నెముక వంటివారు. నేటి ఆధునిక యుగంలో వారు అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకుంటూ పురోగమిస్తున్నారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక విధానాలు ప్రవేశపెట్టింది. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని అన్నారు. అనంతరం బిజెపి మహిళ మోర్చా నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా సాధికారతే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీలో ఉన్నటువంటి మహిళలకు ప్రత్యేకమైన స్థానాన్ని కల్పిస్తూ, అలాగే ప్రధానంగా మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకురాలు శారద,ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు గోట్లూరు చంద్ర, బిజెపి మహిళ మోర్చా నాయకురాలు విజయలక్ష్మి, బిజెపి మహిళ నాయకురాలు కంచం లీలావతి, జయలక్ష్మి, జింక వసుంధర, భారతి, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజాల రాజు,డి చెర్లోపల్లి నారాయణస్వామి, మరియు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవంనుకురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలో గుత్తి రోడ్డులో ఉన్న సుబ్బయ్య మహిళా డిగ్రీ కళాశాలలో పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా లాయర్ పద్మా నారాయణరెడ్డి , కళ్యాణదుర్గం ఎంఈఓ విజయకుమారిమదన్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సమాజంలో ఇప్పటికి లింగవివక్ష కనిపిస్తుందని, దీనిని రూపుమాపడం కోసం చైతన్య సదస్సులు లాంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలియచేసారు. ఎంఈఓ విజయకుమారి మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు పురుషులతో సమానంగా ఎదగాలని భావిభారత నిర్మాణంలో మనవంతు కృషి చేయాలని తెలియచేసారు. అధ్యక్షులు ఎల్ పద్మావతి మాట్లాడుతూ సమాజంలోని కట్టుబాట్లను చేదించుకొని నేడు స్త్రీలు అన్నిరంగాలలో రానించడం గర్వకారణం అని కొనియాడారు . ఉమెన్ సెల్ అధ్యక్షులు శ్రీదేవి మాట్లాడుతూ స్త్రీలంతా మహిళా సాధికారత వైపు అడుగులు వేయాలని అన్నీ రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని తెలియచేసారు. ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనంతరం మహిళలను శాలువా, మెమంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళకుంట నాగరాజు, కోశాధికారి ఓబులేసు, గౌరవ అధ్యక్షులు దండు వెంకటరాముడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ , జాయింట్ సెక్రటరీ చిత్ర సూర్యనారాయణ ,కార్యవర్గ సభ్యులు బి కే నారాయణ,శంకర్, నాగలింగం,అశోక్, రమేష్ , డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలకు విద్యార్థులు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలి




**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల వార్షికోత్సవం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శనివారం ప్రిన్సిపల్ మురళీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు పాఠశాలలో మొట్టమొదటగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు పదవ తరగతి విద్యార్థులుచే ఓం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రతిభావంతులైన ముగ్గురు పదవ తరగతి విద్యార్థులకు మెమెంటోలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పాఠశాల విద్యార్థుల చే యోగా సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ వెంకటకృష్ణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్యాంక్ ఆఫ్ అమెరికా న్యూ జెర్సీ యూఎస్ఏ, శ్రీమతి ఎస్ కృష్ణవేణి మేనేజర్ పీవీహెచ్ కార్పొరేషన్ న్యూ జెర్సీ యూఎస్ఏ, పరిగి మండల విద్యాధికారి-2 ఆర్. శేషాచలం ఎస్ఎంసి చైర్పర్సన్ బి. కుమారి రామాంజనేయులు వైస్ చైర్మన్ సిహెచ్ రామాంజనేయులు, శ్రీ ఎస్ నాగ పేరయ్య పద్మ వాణి స్కూల్ తాడిపత్రి, రియాజ్ భాషా మోటివేషనల్ లిస్ట్ తిరుపతి, పరిగి మండల ఎస్సై రంగడు యాదవ్,పూర్వ విద్యార్థి అశ్వర్థ నారాయణ, జలజ ప్రిన్సిపల్ ఏపిఆర్జెసి కొడిగెనహళ్లి, బోధన బోధనేతర బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

# మన హక్కులను తెలుసుకుందాం..పోరాడుదాం

**- ప్రపంచ మానవ హక్కుల మహిళా అధ్యక్షురాలు వంద్రమ్మ**



**కనేకల్, మేజర్ న్యూస్ :** స్త్రీలను గౌరవించడం మన భారతీయ సంప్రదాయంలో ప్రధాన అంశమని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం(గ్రా) కనేకల్ మండలం మహిళా అధ్యక్షురాలు పి వంద్రమ్మ పేర్కొన్నారు. శనివారం జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన సంప్రదాయం. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా ) వ్యవస్థాపకులు కాశల కోనయ్య ఆదేశాల మేరకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అలాగే అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ "తమ హక్కులను తెలుసుకోవాలి తమ హక్కులకై పోరాడాలని" సూచించారు. దుర్మార్గులను సమాజంలో ఎదుర్కొనేలా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రతి తల్లిదండ్రులు సహకరించి వారికి అండగా నిలవాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడమే కాకుండా, వారిని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# ఐకమత్యంతో హక్కులను సాధించుకుందాం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మహిళా సమైక్య నేతలు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మహిళా సమైక్య జెండాను మాజీ కార్యదర్శి వరలక్ష్మి జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పార్వతి ప్రసాదు, పద్మావతి పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ఐక్యరాజ్యసమితి 1975 నుండి అధికారికంగా మహిళా దినోత్సవం గా ప్రకటించారన్నారు. లింగ వివక్ష పితృస్వామ్యం కల్పించడం గౌరవమైన స్వేచ్ఛ స్వాతంత్రం విద్య వైద్య కుటుంబ ఆర్థిక సాంస్కృతిక సంక్షేమం సాధికారత శక్తి యుక్తి నాని సికస్థిరత్వం మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. మహిళలకు రిజర్వేషన్ పెరిగిన అధికమైన రేట్లు వ్యతిరేకంగా మహిళల సమస్యల కోసం జరుగుతున్న అత్యాచార దాడులు వ్యతిరేకంగా పోరాడినప్పుడే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వచ్చినట్లు అని తెలిపారు. ఐకమత్యంతో మహిళలందరిని కలుపుకొని ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు జానకి, లక్ష్మీదేవి ,యశోద, కమ్మక్క ,సునీత బేగం, రాణి ,సుజాత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత బహుజనల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు అన్ని ఏకమై సమిష్టిగా పోరాడాలని పిలుపు



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గంలోని దాసప్ప రోడ్డు లోని సామాజిక భవనంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజినల్ చైర్మన్ బొమ్మిశెట్టి వెంకటరమణ బాబు ఆధ్వర్యంలో సామాజికవేత్తల రాష్ట్రస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మనవల ఆంజనేయులు, విశిష్ట అతిథి మన హక్కులకై పోరాడు సాధించి ఉద్యమ సంస్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఉద్యమ సంస్థలు సామాజిక కార్యకర్తలు ఇతర పార్టీలలో ఉండి సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పోరాటాలుగా కాక ఏకతాటిపైకి వచ్చి బడుగు, బలహీన, పేద వర్గాలలోని న్యాయ పోరాటాలు చేస్తున్న వ్యక్తులతో భారతీయ సంవిధానం 1950, భారతీయ న్యాయ సంహిత 2023, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఆకృత్యాల నిరోధక చట్టం 1989, పట్టాదారుని పాసుపుస్తకం చట్టం 1971, వినియోగదారుల రక్షణ చట్టం 1986, సమాచార హక్కు చట్టం 2005, మొదలగు చట్టాలపై అవగాహన పొంది బాధితులకు న్యాయార్థం, పాలనలో పారదర్శకత, అధికారులలో జవాబు దారీతనం కొరకు ప్రతి సామాజిక కార్యకర్త కృషి చేయాలన్నారు. డాక్టర్ మనవాళ్ళ ఆంజనేయులు మాట్లాడుతూ అఖిలభారత బహుజనుల సంక్షేమ సంఘం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిన్న జాతుల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని జాతీయస్థాయిలో న్యాయపరమైన హక్కులు భారతీయ సన్నిధానంలో షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కొరకు పొందుపరిచిన 15 ఆర్టికల్స్ వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు ఉన్న 5 ఆర్టికల్స్, 77 సంవత్సరాల స్వతంత్ర భారతంలో అమలుకు నోచుకొనక పోవడం దౌర్భాగ్యం అని, నేడు భారత ప్రభుత్వం రిజర్వేషన్లను సైతం ఎత్తివేయాలని, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న ధోరణి కేంద్ర ప్రభుత్వానిది, ఇది సరి కాదని, నేడు వక్ఫ్బోర్డు రూపురేఖలు కేంద్ర ప్రభుత్వం మారుస్తున్న తీరు సైతం, ఇప్పటికే ప్రజలు ప్రశ్నించే చట్టాలను ఉదాహరణకు సమాచార హక్కు చట్టాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం చంపేస్తున్నదని అన్నారు. అనంతరం మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఏకతాటి పైకి వచ్చి ముందుకు సాగాలని సామాజిక కార్యకర్తలు అందరూ ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవరపల్లి గోపాల్, షేక్ అబ్దుల్లా, అఖిల భారత బహుజన సంక్షేమ సంఘం బెలుగుప్ప కమిటీ అధ్యక్షులు రాముడు, ట్రెజరర్ వన్నప్ప, ఉరవకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు తగ్గుపర్తి మల్లికార్జున, రాయదుర్గం టౌన్ నాయకుడు దామోదర్, శంకరయ్య, సిద్దప్ప, తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో భారతీయ జనతా పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వాసవి కళ్యాణమండపం నందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ అభిమానుల మధ్య ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందని, ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దేశం ఉన్నత స్థాయిలో ఎదుగుతుంది అని కొనియాడారు. అనంతరం హైకమాండ్ జిల్లా స్థాయి, మండల స్థాయి కమిటీలు మార్చాలని ఆదేశించడంతో ప్రస్తుత మండల అధ్యక్షులైన ఎస్ వన్నూరు స్వామి పదవికాలం ముగిసిందని, వన్నూరుస్వామి పార్టీకి చేసిన సేవలు మేము గుర్తించామని వన్నూరుస్వామిని త్వరలో జిల్లా స్థాయి క్యాడర్ చోటు కల్పిస్తామన్నారు. అనంతరం సాధారణ కార్యకర్తగా మొదలై మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా పూజారి మధును, సీనియర్ నాయకులు ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షులు పూజారి మధు మాట్లాడుతూ నాకు అప్పగించిన పార్టీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని పార్టీ నుండి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్, మాజీ అధ్యక్షులు వన్నూరు స్వామి, నాయకులు మనోహర్, జి. సుంకన్న, రామలింగ, గోబ్రియా నాయక్, వెంకటేష్, అభి, రాజేష్, గోపాల్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తాండలో ఆర్డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాండ గ్రామంలో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా నాయక్, ఆర్ డి టి రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, కోఆర్డినేటర్ చిన్నరాయుడు పాల్గొనగా, ఆర్డిటి మహిళ సంఘం అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు, మహిళా సభ్యులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీన జరుపుకుంటామని, మహిళా దినోత్సవం మన జీవితాల్లో మహిళలను గౌరవించాలని, మరియు వారికి విలువ ఇవ్వాలని గుర్తు చేస్తుందని, మహిళా దినోత్సవాన్ని 1977 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి అధికారకంగా దీన్ని గుర్తించిందని, తర్వాతే ఇది ప్రపంచవ్యాప్తంగా వేడుకగా మారిందని, మహిళలకు సమాన హక్కులు మెరుగైన పని పరిస్థితులు మరియు సామాజిక న్యాయం కోసం మహిళలు చేసిన పోరాటాలను ఈ దినోత్సవం సూచిస్తుందన్నారు. ఈ సమాజంలో మహిళను గౌరవంగా చూసుకోవడం మరియు విద్యా, ఉపాధి మరియు నాయకత్వంలో వారికి సమానం అవకాశాలు ఉండేలా చూసుకోవడం ఈ దినోత్సవ ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తుందన్నారు. మహిళా సభ్యురాలు జయబాయి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలను తక్కువ చూస్తున్నారని, తల్లిదండ్రులు కూడా కూతుర్లకు చదువు కూడా తక్కువ చదివిస్తున్నారని, వయసొచ్చిందని పెళ్లి చేస్తున్నారని అదే కొడుకులకు ఎక్కువ చదువులు చదివిస్తున్నారని, కొడుకులకు, కూతుర్లకు ఇలాంటి భేదభావాలు లేకుండా ఇద్దరిని సమానంగా చూసుకోవాలన్నారు, కూతురైన కొడుకైన ఇద్దరు ఒకటేనని తెలిపారు. మహిళ దినోత్సవం తాండ ఎంప్లాయిస్ అధ్యక్షుడు భీమా నాయక్ 15000 రూపాయలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి, టి టి యం, నాగభూషణ, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటే నాయుడు, కౌన్సిల్ మెంబర్ నారాయణమ్మ, మెంబర్ శ్రీనివాసులు, సి డి సి నెంబర్లు లక్ష్మనాయక్, సుజాత భాయి, రామాంజనేయులు, జయమ్మ బాయి, ఆర్డిటి ఉపాధ్యాయులు రామానాయక్, లీలావతి, సి డి సి నెంబర్లు మహిళా సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి అమ్మవారికి పట్టుచీర ఒడి బియ్యం బహుకరించిన - డాక్టర్ సాక్షి, కొత్త శరత్ దంపతులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ స్థిత చంద్రమౌళేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గవి మఠం లో వెలసిన గాయత్రి దేవి అమ్మవారికి డాక్టర్ కొత్త సాక్షి, కొత్త శరత్ దంపతులు పట్టుచీర, ఒడి బియ్యం సమర్పించారు. శనివారం రాత్రి గవి సిద్దేశ్వర స్వామి ఆలయం వెలుపల వెలసిన గాయత్రి అమ్మవారి చెంత డాక్టర్ సాక్షి, కొత్త శరత్ దంపతులు సహాయ కమిషనర్ రాణి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులకు ఒడిబియ్యం, పట్టుచీర సమర్పించి, స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. అంతకుమునుపు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడ కొలువైన గవి సిద్దేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. డాక్టర్ సాక్షి, కొత్త శరత్ దంపతులు అమ్మవారికి ఒడి బియ్యం, పట్టుచీర ప్రతి ఏడాది ఇవ్వడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో అర్చకులు విరుపాక్షయ్య, బీజాపూర్ గురు లింగస్వామి, సిద్ధిగంగ శాఖ మఠం చెన్న బసవేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ వైద్య విద్యార్థులకు రూ.25వేలు స్టైపండ్ ప్రభుత్వం కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** వెటర్నరీ వైద్య విద్యార్థులు వారి సమస్యలు పరిష్కరించాలని గత 33 రోజుల నుండి దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తక్షణమే పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలంటే ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. శాంతియుతంగా శాంతియుతంగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు యూనివర్సిటీ హాస్టల్లో ఉండొద్దని విద్యార్థులని వేల్లగొట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. పెరిగిన ధరలు అనుగుణంగా స్టైఫెండ్ 25 వేల రూపాయలు పెంచాలన్నారు. మంత్రి అచ్చం నాయుడు గారి ఓఎస్డి పోలి నాయుడు 7000 రూపాయలు మీకు ఇవ్వడమే ఎక్కువని విద్యార్థులకు వ్యాఖ్యనించడం దుర్మార్గమని మండి పడ్డారు. బడ్జెట్లో వీరి కోసం 10 కోట్లు కేటాయిస్తే సమస్య పరిష్కారం ఈ ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు. మనకంటే వెనుకబడిన ఒరిస్సా 14 వేల రూపాయలు, కేరళలో 17వేల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల పక్షాన అంటున్న ప్రభుత్వం మన రాష్ట్రంలో మాత్రం ఎందుకు వెటర్నరీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ సమస్య పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## శీర్పి చంద్రశేఖర్‌కు గౌరవ సత్కారం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలానికి చెందిన ప్రముఖ యువకవి శీర్పి, చంద్రశేఖర్ రాసిన గొంతు తెగిన అక్షరం పుస్తకానికి ప్రొద్దుటూరులోని కొనిరెడ్డి ఫౌండేషన్ మరియు చదువుల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నాయకుడు కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత చదువుల బాబు మరియు పలువురు కవులు, కవయిత్రుల చేతుల మీదుగా గౌరవ సత్కారం అందుకున్నారు. యువకవి శీర్పి, చంద్రశేఖర్ మాట్లాడుతూ కష్టజీవికి అటు ఇటు ఉండే వాడే కవి అని శ్రీ శ్రీ అన్నారు. అలాంటి కవుల్ని ప్రోత్సాహిస్తున్నటువంటి కొనిరెడ్డి వారికి, చదువుల బాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కవి భయపడితే భువి భయపడుతుంది, ఇప్పుడున్న సమాజంలో కవి ముఖ్య పాత్ర పోషించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంతో మంది కవులు, రచయి తలు, మేధావులు పలు రాష్ట్రాల నుండి పాల్గొనడం ఆనందదాయకం అని కొనియాడారు.

## హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయం చేసిన టొయోటా

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు, ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక, పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం అనంతపురం కు సమీపంలోని టొయోటా డీలర్ షిప్ ను సందర్శించాలని వారు కోరారు.





### ప్రతి ఇంటా ఒక మహిళ

# వ్యాపారవేత్తగా ఎదగాలి..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

### ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అదే

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో నగరంలో కుట్టు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం**

**నగరంలోని రజక నగర్, మారుతీ నగర్ లో రెండు చోట్ల శిక్షణా కేంద్రాలు**

**మొత్తం 800మందికి టైలరింగ్ శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : ప్రతి ఇంటా ఒక మహిళా వ్యాపారవేత్తగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలో ప్రభుత్వం మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణను ప్రారంభించారు. మెప్మా, బీసీ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని రజకనగర్, మారుతీ నగర్ లో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ నేర్పించే కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ విశ్వజ్యోతి, బిసి వెల్ఫేర్ ఈడి సుబ్రమణ్యం, మున్సిపల్ అధికారులు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, మాజీ కార్పొరేటర్ రాజారావు, టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు. మహిళలకు లాంఛనంగా కుట్టు శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒక ప్రటకన ద్వారా మహిళలందరికీ ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మహిళలు స్వయం ఉపాధితో పాటు కొన్ని రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చున్నారు. అందుకే మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. మూడు నెలల శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నగరంలో మొత్తం 8వందల మందికి శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు మహిళ నాయకులు వడ్డే భవాని, మహేశ్వరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ నాయకుడు సైఫుద్దీన్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్డిటి ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో ఆర్డిటి ఆధ్వర్యంలో ఆర్డిటి పాఠశాల నందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి సి.ఓ నాగప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.

# ముత్యాల పల్లకిలో ఊరేగిన మద్దానేశ్వరుడు





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అలంకార శోభి తుడై ముత్యాల పల్లకిలో ఊరేగారు మహిమా న్వితుడు శ్రీ మద్దానేశ్వరస్వామి. మండలంలోని 74ఉడేగోళం గ్రామ సమీపంలో వెలసిన మద్దానేశ్వర స్వామి రథోత్సవం మరియు పశువుల జాతరను పురస్కరించుకొని జాతరకు ఆఖరి గట్టమైన ముత్యాలపల్లకోత్సవం , లంకా దహన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటల నుండి ఆకు పూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం నిర్వహించి 9 రకాల పళ్లతో స్వామి వారిని అలంకరించి మహామంగళారతి తదితర పూజలను నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కుమార్ స్వామి తెలిపారు. యధావిధిగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వెండి రథాన్ని రంగు రంగుల జెండాలు, పూలమాలలు, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో శోభాయమానం సంతరించుకొంది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ముత్యాల పల్లకిలో కొలువుదీర్చిన స్వామి వారి మూలవిరాట్ కు పూజలు నిర్వహించి ముత్యాలపల్లకోత్సవాన్ని ప్రారంభించారు. తప్పెట్లు, డప్పులు, తాళాల మధ్య ఆలయం నుండి బసవన్న కట్ట వరకు కొనసాగిన ముత్యాలరథోత్సవం ముందు జనం నందికోళ్లుతో నృత్యాలు చేశారు. వందలాదిగా తరలివచ్చిన భక్తులు ముత్యాలపల్లకోత్సవాన్ని దర్శించుకున్నారు. పల్లకోత్సవం అనంతరం లంకాదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంతో స్వామివారి ఉత్సవాలు నేటితో ముగిశాయని ఆలయ కమిటి అధ్యక్షులు బసవరాజు తెలిపారు. ఈ పల్లకోత్సవంలో గ్రామ సర్పంచ్ దురుగమ్మ, అన్నదాన కమిటీ అధ్యక్షులు జయన్న, మహానందీశ్వర, మంజునాథ, ధరణేష్, అప్పాజీ, పృధ్వీ, మల్లికార్జున, కిష్టప్ప, కుమార్, గోవిందప్ప, ఉలుగప్ప తో పాటు వైఎస్సార్సీపీ రాయదుర్గం మండల కన్వీనర్ రాయంపల్లి రామాంజినేయులు, ఎర్రగుంట కేశవరెడ్డి, మున్సిపాల్టీలోని 2వ వార్డు ఇంచార్జి పారాళు శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





### ఏ కష్టం ఉందన్నా అన్నలా ఆదుకుంటున్నారు

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో టీడీపీ మహిళా నేతలు

### అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమన్న మహిళలు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మహిళా పక్షపాతిగా ఉన్నారని అనంతపురం జిల్లా మహిళా నేతలు అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు పెద్ద ఎత్తున ఈ వేడుకల్ని ఏర్పాటు చేశారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల మహిళా నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోన్ ద్వారా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మహిళా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. ఎన్టీఆర్ ఆ రోజుల్లోనే ఆస్తిలో మహిళలకు సమాన వాట.. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి మహిళల్ని ఆర్థికంగా ఎదిగేలా చేశారన్నారు. మహిళలకు ఓ విధంగా ఆర్థిక స్వాతంత్రం తెచ్చింది చంద్రబాబేనన్నారు. మరోవైపు దగ్గుపాటి ప్రసాద్ తొలిసారే భారీ మెజార్టీతో విజయం సాధించారన్నారు. ఆయనకు అర్బన్ లో మహిళలంతా జై కొట్టారన్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత మహిళా పక్షపాతిగా ఆయన ఉన్నారన్నారు. ఎప్పుడు ఏ కష్టం ఉందన్నా అన్నలా ఆదుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యమిచ్చేలా చూస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి మహిళలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలను, కూటమి మహిళా నాయకులను తెలుగు మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్లు సరళ, భూలక్ష్మి, తెలుగు మహిళ నాయకులు వడ్డే భవాని, చరిత, అలివేలమ్మ, నాయుడమ్మ, మహేశ్వరి, కంఠదేవి, సుమలత, మాధవి, హసీనాబాను, దలవాయి రమాదేవి, అయేషా, బిజెపి రాష్ట్ర మహిళా నాయకులు చంద్రకళ, ప్రత్యూష, స్వాతి, జనసేన మహిళా నాయకులు మహాలక్ష్మి, శరణ్య, మంజుల, ఎమ్మార్పీఎస్ మహిళ విభాగ జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, కూటమి మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గందరగోళంగా సీనియారిటీ జాబితా..

### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య డెగావత్ రవీంద్రనాథ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : సీనియారిటీ లిస్ట్ జాబితాలో ఇవాళ అనేక పొరపాట్లు జరిగి గందరగోళానికి దారితీస్తోంది. కావున ఇవాళ మరొకసారి డిడిఓ లకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ అన్నారు. ఉపాధ్యాయుల ర్యాంకులు రోస్టర్ కం మెరిట్ లిస్టులు ప్రకటించకపోవడం చేత, సీనియారిటీ డ్రాఫ్ట్ జాబితాలో అనేక పొరపాట్లు దొర్లినవి కనుక 1994 నుంచి ఇప్పటివరకు జరిగిన డీఎస్సీల వారీగా ర్యాంకులు, రోస్టర్ కం మెరిట్ లిస్టులను డీఈవో వెబ్సైట్ నందు ప్రదర్శించాల న్నారు. ఉపాధ్యాయుల అప్పీల్స్ ఇచ్చుటకు నూతన జిల్లాలలో కూడా కౌంటర్ చేయాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి టీచర్లు అందరూ వచ్చి తప్పులు సవరణ కోసం అప్లై చేసుకోవడ%శీ% చాలా శ్రమతో కూడిన పని కాబట్టి, సీనియారిటీ డ్రాఫ్ట్ జాబితాలో ఉన్న తప్పులను సవరించుటకు ఉమ్మడి జిల్లాలో అందరి డిడిఓలకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. అలాగే ఇటీవల ఇచ్చిన మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లలో 70 శాతం కోట పూర్తికాని క్యాటగిరిలలో 70 శాతం ప్రమోషన్ కోట నింపుటకు కావలసిన అనుమతుల కోసం కమిషనర్ కి లెటర్ రాసి అనుమతి తెప్పించాలని పై సమస్యలను డీఈవో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# పుట్టపర్తిలో శివాలయం వద్ద టిప్పర్ బీభత్సం

## - పరారైన టిప్పర్ డ్రైవర్

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి శివాలయం వద్ద శుక్రవారం రాత్రి టిప్పర్ బీభత్సం సృష్టించింది. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ఇంటికి సమీపంలో వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. ఆ సమయంలో రోడ్డుపై అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు సకాలంలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. మద్యం మత్తులో డ్రైవర్ వేగంగా రావడం వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. స్థానికులు పెద్ద ఎత్తున గుమి కూడడంతో డ్రైవర్ టిప్పర్ ను అక్కడే వదిలి పరారయ్యాడు.

# అంగన్వాడి వర్కర్ల పట్ల అధికారులు బెదిరింపులు మానుకోవాలి

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అంగన్వాడీల చలో విజయవాడను పోకుండా అడ్డుకోవడం కోసం అధికారులు సంబంధించిన మంత్రి అంగన్వాడీలను బెదిరిస్తూ మెసేజ్లను పంపించడం సబబు కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్నతాధికారులతో మూడు సంఘాల కలిసి సమావేశం జరిపి సంబంధించిన సమస్యల మీద రాతపూర్వకంగా సమాధానం ఇవ్వకపోవడంతో మార్చి 10న చలో విజయవాడ వెళ్తున్నామని పర్మిషన్ తీసుకోవడం జరిగిందనీ. వీటిని అధికారులు గమనించాలన్నారు. సమస్యల పరిష్కారం చేస్తామని చెప్పి మాట తప్పడం సంబంధించిన మంత్రి అధికారులకు చల్లదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్ వాడీలకు వేతనాలు పెంచి, గ్రాట్యూట్ అమలు మరిచి, మినిసెంటర్లను మెయిన్ సెంటరుగా మారుస్తూ జీవోలను వెంటనే విడుదల చేయాలన్నారు.అధికారులు బెదిరింపులకు అంగన్వాడి వర్కర్లు ఎవరు భయపడకుండా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# చలో పిఠాపురం పోస్టర్ విడుదల



బుక్కపట్నం మేజర్ న్యూస్ : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలో పిఠాపురం పోస్టర్ను శనివారం జిల్లా కేంద్రంలోని విడుదల చేసిన శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ . పార్టీ ఆవిర్భానికి సంబంధించి పుట్టపర్తి నియోజకవర్గం లో జనసేన నాయకులను కమిటీగా ఏర్పాటు చేశారు ఈ కమిటీలో చలో పిఠాపురం సంబంధించిన కమిటీలు లో పుట్టపర్తి నియోజకవర్గం బాధ్యతలను బొగ్గరం శ్రీనివాసులు , పూల శివ ప్రసాద్ , మేకల ఈశ్వర్ ఈ సభ కు సంభదించిన కార్యక్రమాలకు సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు మండల నియోజక వర్గ కమిటీ సభ్యులందరూ కృషిచేసి దిగ్విజయంగా చేయాలని పత్తి చంద్రశేఖర్ కమిటీ సభ్యులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ , రాము , దాసరి శ్రీనివాసులు , గోవర్ధన్ , వేణు , తదితరులు పాల్గొన్నారు

# యువకుడికి పాంక్రియాస్ నిండా రాళ్లు!

## - ఆరు నెలలుగా తరచు తీవ్రమైన కడుపునొప్పి - మందులు వాడినా కనిపించని ఫలితం
## - కిమ్స్ సవీరాలో సంక్లిష్టమైన శస్త్రచికిత్స - మొత్తం రాళ్లు తీసేసిన వైద్య నిపుణులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హిందూపురం ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల విద్యార్థి ఆరు నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వేరేచోట చూపిస్తే అతనికి క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్ (పాంక్రియాస్ నిండా రాళ్లు చేరడం) సమస్య ఉందని తెలిసింది. మందులు వాడినా ఉపశమనం లేకపోవడంతో కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. ఇక్కడ అతడిని పరీక్షించిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ అతడికి అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా చేసి, మొత్తం రాళ్లన్నింటినీ తొలగించారు. పాంక్రియాస్ ఉండే ప్రదేశం, దాని సంక్లిష్టత కారణంగా ఇది చేయడం కష్టం. పాంక్రియాస్‌కు కుట్లు వేయడం కూడా అంత సులువు కాదు. దాంతో ఎక్కడైనా లీకేజి ఉంటే అది ఇతర అవయవాలకూ ప్రమాదకరం. ఈ సమస్యను త్వరగా గుర్తించి శస్త్రచికిత్స చేయించుకోకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. ఈ యువకుడికి వచ్చిన సమస్య, దాని లక్షణాలు, కారణాలు, తీవ్రత తదితర వివరాలను డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ తెలిపారు.

"సాధారణంగా ఇవి 30-40 ఏళ్ల మధ్య పురుషులకు వస్తుంటాయి. 50% పేషెంట్లలో కనిపిస్తాయి. ఈ సమస్య ఉన్నవారిలో 25-80% మందికి టైప్ 3సి మధుమేహం వస్తుంది. దీనివల్ల శరీరంలో చక్కెర స్థాయి నియంత్రణ కాదు, తిన్నవి అరిగించే ఎంజైమ్‌లు ఉత్పత్తి కావు. పాంక్రియాస్‌లో రాళ్లు ఏర్పడడం అనేది దీర్ఘకాల సమస్య. ఇవి పాంక్రియాటిక్ కణజాలంలోనే ఏర్పడతాయి. ఈ రాళ్లు పాంక్రియాటిక్ డక్టులకు అడ్డుపడడంతో తీవ్రమైన కడుపునొప్పి వస్తుంది. అలాగే తిన్నవి ఏవీ సరిగా అరగవు. సమయం గడిచేకొద్దీ సమస్య తీవ్రమై, పాంక్రియాస్ పనితీరు దెబ్బతింటుంది. మనం తిన్న ఆహారం అరగడానికి అవసరమైన ఎంజైములు, కొన్ని హార్మోన్లను, ఇన్సులిన్‌ను పాంక్రియాస్ విడుదల చేస్తుంది. పాంక్రియాస్ అనేది జీర్ణక్రియతో పాటు శరీరంలో చక్కెరశాతం నియంత్రణలోనూ చాలా కీలకమైనది. అందులో రాళ్లు ఏర్పడితే అది సరిగా పనిచేయదు. దానివల్ల పోషకాహార లోపం వస్తుంది. ఇది కేవలం శారీరకంగానే కాక మానసికంగా కూడా అనేక సమస్యలకు దారితీస్తుంది.

కారణాలు: 1. అధికంగా మద్యం వాడకం, 2. క్యాన్సర్, రాళ్లు,



ప్రమాదాలు 3. జన్యుపరమైన కారణాలు, 4. కీమోథెరపీ చేయించుకోవడం, 5 లూపస్ లాంటి ఆటో ఇమ్యూన్ డిసీజ్‌లు, 6. రక్తంలో కాల్షియం ఎక్కువగా ఉండడం, 7. రక్తంలో కొవ్వు ఎక్కువగా ఉండడం, 8. జన్యుపరంగా

### లక్షణాలు ఇవీ..

పాంక్రియాస్‌లో రాళ్లు ఏర్పడినప్పుడు పలురకాల లక్షణాలు రావచ్చు. ఇవి పాంక్రియాస్ ప్రధాన విధులు రెండింటినీ ప్రభావితం చేస్తుంది. దానివల్ల మలంలో కొవ్వు ఎక్కువగా ఉండడం, బరువు తగ్గిపోవడం లాంటివి ఉంటాయి. పాంక్రియాస్ 90 శాతానికి పైగా పాడైపోతే.. అది అస్సలు పనిచేయదు. రాళ్లు ఏర్పడినవాళ్లలో 85% మందికి ఇలాగే ఉంటుంది. మరోవైపు ఇది ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవడంతో టైప్ 3సి మధుమేహం వస్తుంది.

### చికిత్స ఇలా..

ప్రధానంగా జీవనశైలి అలవాట్లు మార్చుకోవడం, కొన్నిసందర్భాల్లో నొప్పి నివారణ మందులు, పాంక్రియాటిక్ ఎంజైమ్ సప్లిమెంట్లు, ఇన్సులిన్ థెరపీ ఇవ్వడం, ఎండోస్కోపిక్ పద్ధతి ద్వారా రాళ్లు తీయడం, స్టెంట్ వేయడం, ఇవేవీ కుదరకపోతే చివరకు శస్త్రచికిత్స చేయడం. రాళ్లు పెద్దసంఖ్యలో ఉన్నప్పుడు ఇలా శస్త్రచికిత్స చేయాలి. ఈ శస్త్రచికిత్స కూడా చాలా సంక్లిష్టమైనది. ఈ కేసులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకపోవడంతో శస్త్రచికిత్స చేసిన ఏడో రోజున రోగిని డిశ్చార్జి చేశాం" అని డాక్టర్ మహ్మద్ షాహిద్ వివరించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా డా. బిఎస్‌రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సాక్షి ఆఫీస్ సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ ను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిటిసి వీర రాజు, 4 టౌన్ ఎస్సై రాంప్రసాద్ విచ్చే శారు. ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి ఎస్ రావు శ్రీ చైతన్య పాఠశాలల స్థాపన ద్వారా ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా మరెన్నో ముఖ్య హోదాలలో ఈరోజు సమాజంలో నివసిస్తున్నారు అంతే కాకుండా శ్రీ చైతన్య పాఠశాల లను, కాలేజీలను స్థాపించడం ద్వారా ఎంతో మంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాన్ని పొందగలిగారు. ఒక తెలుగు రాష్ట్రాలనే కాకుండా భారత దేశంలో అన్ని రాష్ట్రాల్లో దాదాపు శ్రీ చైతన్య సంస్థలు స్థాపించబడ్డాయి వీటి వెనుక డాక్టర్ బి ఎస్ రావు కృషి ఎంతో ఉన్నది అందుకే ఆయన మరణానంతరం ఆయనకు గుర్తుగా ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి క్రీడలు నిర్వహించడం వలన వారిలో శారీరక, మానసిక పరిపక్వత రావడం వలన అన్నిటిలోనూ సత్తా చాటగలరని తెలిపారు. నాలుగవ పట్టణ ఎస్సై మాట్లాడుతూ.. ఎప్పుడు చదువు లతో బిజీగా ఉండే శ్రీ చైతన్య విద్యార్థులు ఇలాంటి స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం వలన పరిశీలన నైపుణ్యాలు పెంపొం దించుకొని తద్వారా చదువు పట్ల ఏకాగ్రతను పెంపొందిం చుకోగలరన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ కి దాదాపు 3000 మంది విద్యార్థులు హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు ఏజీఎం, అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్స్ తబస్సుం, సమీనా ఖాన్ , విశ్వనాధ్ , శాంత, నేత్రావతి ,పర్వీన్ , శ్రీదేవి,మధు, వెంకటేష్ , కరీం, మురళీకృష్ణ, నరేష్ , ఫిలిప్, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, ఇర్షాద్, పూజ, ఏవో గోపాల్, రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, మధు,జోనల్ పిఈటి విజయ్, పి ఈ టి లు గాయత్రి భరత్ ,అస్లాం ,సుహాసిని, శివ ప్రకాష్ విజయ, రవి రాజు ,మాధవి , రమాదేవి, శంకర్, గోపీచంద్ శిల్ప, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సేవాలాల్..మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:మండల పరిధిలోని చెంచువారి పల్లి తండా లో శనివారం గిరిజనుల కులదేవత మారెమ్మ తల్లి, సేవాలాల్ మహారాజ్ విగ్ర ప్రతిష్టలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆచార్యులు బ్రహ్మశ్రీ వట్టిపల్లి రఘునాథ శాస్త్రి ఆధ్వర్యంలో రాజేంద్ర ప్రసాద్ శర్మ, రాజేష్ కుమార్ శర్మ, రవితేజ శర్మ వేదమూర్తుల బృందం గ్రామస్తులు సహాయ సహకారాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. స్థానికులతో పాటు దూర ప్రాంతాలకు చెందిన గిరిజనులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వాళ్ళ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.





## సర్పంచ్ దంపతులను సన్మానించిన తెదేపా నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సచివాలయంలో తెలుగుదేశం నాయకులు, మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో నల్లమాడ సర్పంచ్ దంపతులు రమావత్ భారతి,చాంప్లా నాయక్లను దంపతులను తెలుగుదేశం పార్టీ మహిళా లీడర్లను మణి కుమారి, పాల అంజనమ్మ, ఎం. రామకృష్ణమ్మ, తది తరులను శనివారం దుశ్యాలువలు, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగానే మహిళా దినోత్సవం పురస్కరించుకొని పలువురు మాట్లాడు తూ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మైలే శంకర్ , మంజూ రెడ్డి, తదితరులు వారికి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, మహిళల భద్రతకు ప్రాధాన్యత నిస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.సూపర్ 6 హామీల్లో భాగంగా పేదింటి మహిళలకు ప్రతి ఏటా 3 వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇచ్చే దీపం 2 పథకాన్ని ఎన్డీయే ప్రభుత్వం గత ఏడాది దీపావళి నుంచి ప్రారంభించిందని, ఈ దీపం 2.0 పథకానికి తాజా బడ్జెట్లో రూ.2,601 కోట్లు కేటా యించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకు కె.మంజూరెడ్డి, నితిన్ కుమార్ నాయక్ (సోను), కొండ్రెడ్డి బయారెడ్డి, క్రిష్టప్ప, తేదేశ్వర్ ,రామప్ప, ఎం అశోక్ కుమార్, మల్లికార్జున, ఎస్ కేశవరెడ్డి, నరసింహులు, టిడిపి మహిళలు, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాల కొరకు తమ సహకారాన్ని అన్నివేళలా అందిస్తున్నట ఆదిలక్ష్మి శారద లకు ఆత్మీయ సత్కారం చేశారు.ఉపాధ్యక్షురాలు ముంతాజ్ ట్రస్ట్ సభ్యులు అందరూ కలిసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆదిలక్ష్మి , శారద మాట్లాడుతూ మున్ముందు కూడా ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు వారి చేయుతను తప్పక అందిస్తామని అలాగే వృద్ధులు, నిరాశ్రేయ మహిళలు, పేద విద్యార్థుల కొరకు ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆజాద్ నగర్ లో ఆదరణ సేవా హౌమ్ ఏర్పాటుచేసి ఎంతోమందికి చేయూతను అందించడం జరుగుతుందని. అన్నారు. నేటి మహిళలు చిన్న ఉద్యోగం నుండి ఉన్నత ఉద్యోగాలు వరకు ఎదుగుతూ ప్రతి రంగంలోనూ తమ ఉనికిని చాటుకుంటున్నారు అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:మండల పరిధిలోని శేషయ్య గారి పల్లి తండాలో ఆర్డీటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్డీటీ డైరెక్టరు రఫిక్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ మహిళలకు ప్రత్యేకంగా గౌరవిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీటీ సంస్థ సారధ్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు ప్రధానంగా బాలికలకు ప్రతి యేటా ఎంబిబిఎస్, బిటెక్ తదితర ఉన్నత విద్యను అభ్యసించే విధంగా అవకాశాలు కల్పించి గౌరవ ప్రదమైన జీవితాలు ప్రసాదిస్తుందని,ఆర్డీటి సంస్థ సమాజ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా పలువురు మహిళల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏటిఎల్ వన్నూరు స్వామి, సిఓ కుల్లాయమ్మ,సిబీటి తిప్పన్న,ఎంసిఓ రమణ నాయక్,అశోక్,శ్రవణ్,కమిటీ సభ్యులు శాంతమ్మ, చిట్టి బాయి, బద్ది బాయి, కాంతమ్మ, గ్రామ మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ హంస రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఈరోజు డిఎంహెచ్వో ఆఫీసు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం, వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి విశిష్ట అతిథిగా విచ్చేసి సభనందు మహిళల పాత్రను గుర్తించడం మరియు సత్కరించడం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది అని తెలుపుతూ మహిళలు వైద్య రంగంలో డాక్టర్లు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, పరిశోధకులు, టెక్నీషియన్లు, ఫార్మసీ నిపుణులు పరిపాలనాధికారులు వంటి పలు భూమికల్లో విశేష సేవలు అందిస్తున్నారు. వైద్య సేవల్లో మహిళల భాగస్వామ్యం, రోగుల సంరక్షణలో సున్నితత్వం, కట్టుబాటు, నైపుణ్యత వంటి అంశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రత్యేకంగా, మహిళా ఆరోగ్య సమస్యలను అర్థం చేసుకుని, స్త్రీల ఆరోగ్య సంరక్షణలో మహిళా వైద్యులు మరియు నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే, ఆరోగ్య రంగంలో మహిళల నాయకత్వం, సమాజంలో ఆరోగ్య సదుపాయాల ప్రాప్తిని విస్తరించడంలో, ఆరోగ్య విధానాల రూపకల్పనలో కీలకంగా మహిళలు ఉన్నారు. ఈ సందర్భం గా, వైద్య రంగంలో మహిళల సేవలను గుర్తించి, వారికి మనఃపూర్వక అభినందనలు తెలిపారు మరియుఏపీ హంస అసోసియేషన్ ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవం తెలియజేయ డం జరపటం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఘనంగా ఆటల పోటీలు నిర్వహించారు పోటీలో గెలిచిన వారికి బహుమతులు



మేడమ్ అందజేశారు వారిని మరికొంత ఉత్సాహంగా ఆనందంగా ఉంచడానికి ఏపీ హంస అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిని మహిళా నాయకులతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పి లక్ష్మీ అధ్యక్షతన స్టేట్ జాయింట్ జనరల్ సెక్రటరీ కోకిల చాముండేశ్వరి , జిల్లా తాలూకా లీడర్లు దగ్గర ఉండి ఈ కార్యక్రమాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో ఉమెన్ వింగ్స్ సెక్రటరీలు పద్మజ విశాలాక్షి సిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ శోభారాణి కనేకల్ తాలూకా ప్రెసిడెంట్ రత్నకుమారి పబ్లిసిటీ సెక్రటరీ ఆశాలత , పద్మ వైస్ ప్రెసిడెంట్లు అలివేలు మంగమ్మ తిప్పే రుద్రమ్మ అంజనమ్మ జాయిన్ సెక్రటరీ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లేఔట్లలో కబ్జాలను అరికట్టండి

### - డిమాండ్ చేసిన సీపీఐ నాయకులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వ లే అవుట్లలో జరుగుతున్న కబ్జాల పై ప్రత్యేక దృష్టి సారించి అక్రమాలను అరికట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మల్లాపురం లే అవుట్ లో శనివారం నిరసన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు వేసిన కమిటీలు ఎక్కడ? మున్సిపల్ సర్వసభ్య సమావేశం లో చేసిన తీర్మానాలు ఎక్కడ? ఇంతవరకు ఎన్ని అక్రమ కట్టడాలు కూల్చారు? ఎంతమందికి నోటీసులు సర్వ్ చేశారు ? ఇంతకీ సర్వే చేశారా లేదా ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రభుత్వ రెవెన్యూ అనుమతులు లేకుండా ఇంటి స్థలాలు వేయడానికి మల్లాపురం నరసింహా స్వామి లే అవుట్ లో మార్కింగ్ వేసిన కబ్జాదారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సిపిఐ రాయదుర్గం తాలూక కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే గత వైసిపి ప్రభుత్వం నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం వరకు లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించాలనే మహత్తర కార్యక్రమం చేపట్టినప్పటికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని అధికారికంగా ఉత్తర్వులు వెలవడలేదని ఆరోపించారు. రాయదుర్గం పట్టణం చుట్టూ ఉన్న లే అవుట్లలో ఎవరి ఇష్టానుసారంగా వారు



అక్రమంగా ప్లాట్లు వేసుకుని , అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. లేఔట్ల ఆక్రమణలపై సోమవారం లోపు చర్యలు తీసుకోకపోతే సీపీఐ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులతో కలిసి భూ పోరాటానికి నాంది పలుకుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేష్, సిపిఐ తాలూకా కార్యవర్గ సభ్యులు గౌస్ పీరా , తిప్పేస్వామి, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నర్సింహులు, ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు నాగయ్య , శంకర్ తో పాటు సీపీఐ , ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్ , రాజు , మహేంద్ర , పెద్ద బాలయ్య , వన్నూరుస్వామి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించే సంస్కృతి మనది

### - పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: అనాదిగా మహిళలకు ఎంతో ప్రాధాన్యత ప్రాముఖ్యత కల్పించి, గౌరవించే సంస్కృతి సంప్రదాయాలు కలిగిన దేశం మనదని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడం చిన్ననాటి నుండి అలవర్చుకోవాలని శనివారం స్థానిక పీవీఎస్ పాఠశాలలో నిర్వహించిన అంత ర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ పివి నాయుడు పేర్కొన్నారు. తల్లిగా, చెల్లిగా, భార్యగా, మనతో జీవిస్తూ అనేక రకాలైన సేవలందించే మహిళలకు మన సంస్కృతి సంప్రదాయాలు ప్రాధాన్యత ఎంతో కలిగి ఉందన్నారు. ఈ సమాజమైన, నాగ రికత అయినా అభి వృద్ధి చెందాలంటే మహిళలకు సరియైన భాగస్వామ్యం ప్రాధాన్యత ప్రాముఖ్యత కల్పించా లన్నారు. గతంలో సాంఘిక దురాచారాలకు కట్టుబాట్లకు గురైన మహిళలు నేడు నాగరిక సమా జంలో పురుషులతో పాటు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కలిగి ఉన్నారన్నారు.



మహిళల సంక్షేమం, భద్రత, స్వయం సమృద్ధి సాధించడానికి సమాజంలో నేడు ఎన్నో సౌకర్యాలు వసతులు కల్పించడం జరిగిందన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. ఒక మహిళ విద్యావం తురాలైన వారి ఇల్లు విద్యావంతులకు నిలయం అవుతుం దని, చైతన్యం కలిగిన మహిళ ద్వారా సమాజంలో చైతన్యం, అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి పలువురికి సన్మానాలు చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## జోర్డెన్ స్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పాపం పేట లోని జోర్డెన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పండెంట్ విక్టర్ బాబు ఆధ్వర్యంలో మాతమూర్తులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### - డియంఎచ్ఓ డా.ఈబి దేవి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోస్థవం సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి దేవి కార్యాలయం లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డియంఎచ్ఓ మాట్లాడుతూ ప్రస్తుతము మహిళలు అన్ని రంగాలలో అభిరుద్ధి పథంలో నడుస్తున్నారని లాగే మహిళలు పనిచేసే ప్రాంతాలలో ఏర్పడే సమస్యలకు భయపడుకుండ పనిచేయాలని మహి ళలు మరింత అభిరుద్ధి చెందాలంటే ప్రతి ఆడబిడ్డ ను పుట్ట నిద్దాం , చదవనిద్దాం, ఎదగనిద్దాం అన్న నినాదంతో ముందుకు వెళ్లాలని కోరారు ,అంతేకాక ప్రభుత్వముఅందించే వైద్య సేవలను ప్రజలకు అందించే విషయం లో మహిళా సిబ్బంది అధిక సంఖ్యలో అంటున్నారని అభివందనాలు తెలిపారు. ఇలాగే భవిషత్తులో అన్నిరంగాలలో మరింత అభిరుద్ధి పథం లో అందరు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పాలన అధికారి గిరిజా మనోహర్ రావు ,మహిళా ఉద్యోగులు, డెమో త్యాగరాజ్, గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హిందూపురం తెలుగు మహిళల ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్ఏ కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ డి ఇ రమేష్ కుమార్ మాట్లాడుతూ గతంలో మహిళలు వంటింటి కుందేళ్ళుగా ఉండేవారని, ఇప్పుడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తమ ప్రతిభను, తమ గొప్పదనాన్ని చాటుకుంటున్నారని, మహిళలు మహోన్నతగా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రామంజినమ్మ, టౌన్ మహిళా ప్రెసిడెంట్ విజయలక్ష్మి, సిఓ లు నాగేశ్వరి, నర్మదా, టిడిపి నాయకులు, దుర్గా నవీన్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, యుగంధర్, (చింటూ) ఆర్పీలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి దేవరకొండ జయమ్మ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీలో మహిళలకు సముచిత స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో వీర మహిళలు శైలజ, మంజుల, శరణ్య, సుందరమ్మ, కూటమి పార్టీ మహిళలు తేజస్విని తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### - ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు న్యాయమూర్తి శైలజ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వాసవి క్లబ్ , ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సత్య సాయి జిల్లా విభాగం వారు సంయుక్తంగా అంతర్జాతీయ ఘనంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జిల్లా జడ్జి కంపెల్ల శైలజ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా ఆరోగ్య సంరక్షణ నిపుణులకు వివిధ వైద్య రంగాలకు చెందిన 115మంది డిహెచ్ హిందూపురం మహిళా సిబ్బంది వైద్యులు, హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, లు ఆఫీస్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ, టిబి యూనిట్, వి సి టి సి యూనిట్, ఫిజియోథెరపిస్టులు, ఎస్ ఎన్ సి యు యూనిట్ బ్లడ్ బ్యాంక్ ఎఫ్ ఎన్ ఓ శానిటరీ సిబ్బంది భద్రతా సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహిళా వైద్యులు, నర్సుల అచంచలమైన అంకితభావం, కరుణ మరియు నైపుణ్యాన్ని గుర్తించుకోవడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆరోగ్య సంరక్షణ రంగంలో మహిళలకు సుదీర్ఘ గంటలు మరియు రోగి సంరక్షణ పట్ల నిస్వార్థ నిబద్ధత మనందరికీ స్ఫూర్తినిస్తాయి. మీరు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు వెన్నెముక, అవసరమైన వారికి ఓదార్పు మరియు వైద్యం అందిస్తారు. మీ పని కేవలం ఒక వృత్తి కాదు, అంకితభావం, సానుభూతి మరియు దయ అవసరమయ్యే పిలుపు మీరు మా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ యొక్క నిజమైన హీరోలని ఐ డి ఎ ప్రెసిడెంట్ డాక్టర్ భూపాల్యం విజయ్ బాబు అన్నారు. మహిళా



దంత మండలి డాక్టర్ సురేఖా దేవి మాట్లాడుతూ మేము ప్రజలకు అన్ని రకాల దంత ఆరోగ్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వాసవి క్లబ్ సభ్యులు జిల్లా అడిషనల్ జడ్జి శైలజ దుశ్యాలవ మెమెంటో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ లింగన్న, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు దాసా సందేష్, జిల్లా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ సురేఖ, హాస్పిటల్ సూపరింటెండెంట్, క్లబ్ అధ్యక్షులు ఏం రాజేంద్ర గుప్తా, కార్యదర్శి దాసా విష్ణు, కోశాధికారి హెచ్ఆర్ కిరణ్, క్లబ్ మాజీ అధ్యక్షులు కళ హరి, టీ జి సుబ్రమణ్యం, ఆర్ఎంఓ డాక్టర్ డేవిడ్ రాజ్, ఐడిఏ అండ్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మహిళా ఉపాధ్యాయులే దిశా నిర్దేశకులు..

### - ఏపీసి సర్వ శిక్ష అభియాన్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఈ సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వ శిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ విచ్చేసి ప్రసంగించారు. నేడు మహిళా సాధికారత ఎంతో అవసరమని దీనికి ప్రధానంగా పాఠశాల స్థాయిలోనే పునాదివేసి దిశా నిర్దేశాన్ని చేయవలసిన బృహత్కర బాధ్యత మహిళా ఉపాధ్యాయులదేనని అన్ని గుర్తులలో కన్నా మహిళా ఉపాధ్యాయులే చిన్ననాటి నుండి బాలికలకు ఎంతగానో విలువలతో కూడిన సన్మానత్వం వివక్షత లేకుండా బాలికలను తీర్చిదిద్దుతూ సమాజాన్ని ముందుకు నడిపించాలని ఆ గురుతర బాధ్యత మహిళా ఉపాధ్యాయులదేనని తెలిపారు. మరొక ముఖ్యఅతిథిగా బుక్కరాయసముద్రం మండలం మండలాధ్యక్షురాలు సునీత హాజరై ప్రసంగిస్తూ... మహిళలకు ఉన్నటువంటి అవకాశాలను హక్కులను దుర్వినియోగం చేయకుండా వారి అన్ని రంగాల అభివృద్ధికై సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలని నా నేటి స్థాయికి చిన్ననాటి నా మహిళా ఉపాధ్యాయులే కారణమని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని నేను నా విధి నిర్వహణలో ముందుకెళ్తున్నానని, మీరందరూ కూడా అలాంటి స్థాయికి ఎదిగి ఆలోచన విధానాన్ని పాజిటివ్ వైపుకు మళ్ళించి రాణించాలని తెలిపారు. మరో ముఖ్య అతిథి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాత మాట్లాడుతూ.. మహిళలపై సోషల్ మీడియా ప్రభావం వివక్షత లేనటువంటి సమాజం నిర్మించాలని దీనికి మహిళా



ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీసి టి శైలజ కి ఎంపీపీ సునీత కి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాత కి, ఏ పి టి ఎఫ్ జిల్లా నాయకులు గాయత్రి సుభద్ర అంజలీదేవి హైమావతి మరియు దాదాపు 100 మంది మహిళ ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు శ్రీ ఎం రఘురాం రెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు రాష్ట్ర కార్యదర్శి పాతి రెడ్డి జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సర్దార్ వలి ఆడిట్ కమిటీ కన్వీనర్ కే వన్నప్ప జిల్లా సబ్ కమిటీ సభ్యులు సతీష్ కుమార్ నరేష్ కుమార్ జిల్లా నాయకులు ఈజీ నాగభూషణం నారాయణస్వామి సూర్యనారాయణ పట్నం శ్రీనివాసులు హరినాథ్ రామచంద్ర తిప్పేస్వామి సోహెల్ ఓబులేషు సాయప్ప ఎల్లప్ప గంగాధర్ రామమూర్తి శ్రీనివాసమూర్తి అడవిరాజు హనుమంతు ఉపేంద్ర, బిఎన్ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రాము, రామాంజి, జయపాల్, శ్రీ వర్ధన్ కలిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో “ అంతర్జాతీయ మహిళా దినోత్సవం” ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని, స్త్రీ లేనిదే పురుషుడు లేడనే స్థాయికి మహిళలు రాణించారని తెలిపారు. తర్వాత జిల్లా సెక్రటరీ రామాంజనేయులు మాట్లాడుతూ కుటుంబానికి స్త్రీ కీలకమని, స్త్రీ లేని జీవితం మొండెం లేని శరీరంతో సమానమని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుసేన్ మాట్లాడుతూ పురుషుడికి మహిళ లేని జీవితం వ్యర్థం. స్త్రీ ఆదిశక్తి అవతారమని, చాలా వరకు అన్నిశాఖలలో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నారని, కాని మహిళలు అసూయ, ద్వేషాలు వదులుకొని సంఘటితంగా ఉన్నప్పుడే వారి మధ్య ఇంకోకరు వచ్చే అవకాశం ఉండదని ప్రసంగించారు. కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు శ్రీ ఫక్రుద్దీన్, మాట్లాడుతూ స్త్రీ అంటే అబల కాదు సబల అని అన్ని రంగాల్లో నిరూపించారని తెలిపారు. చివరగా కదిరి తాలూకా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయసం హరిప్రసాద్ మాట్లాడుతూ



అన్ని రంగాలలో మహిళలు రాణించారని, వారు లేని చోటు లేదని, చివరికి అడవిలో ఉద్యోగం చేయడానికి కూడా వెనకాటకుండా అటవీశాఖలో కూడా మహిళలు చేరి, ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని ప్రసంగిం చారు. తర్వాత వచ్చిన మహిళలు చేత కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. తర్వాత వివిధ శాఖలలో పనిచేయుచున్న ఉత్తమ మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించ డమైనది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి కృతజ్ఞతలు



తలుపుల, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని పేర్కొనడాన్ని ఆర్వీఎస్ఎస్ నాయకులు ముద్దల చిన్న నరసింహులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్వీఎస్ఎస్ నాయకులు వాల్మీకి బోయ లను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకుల తరఫున వాల్మీకుల సమస్యను అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ఒప్పించి వాల్మీకులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. తలుపుల మండల వాల్మీకుల తరఫున రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిన్న నరసింహులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ అంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు అర్చనలు, లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ముక్కు బడులు చెల్లించారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాత లు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి, రక్షణ కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా మహిళలు మాట్లాడుతూ సమాజంలో మహిళలకోసం అంబేద్కర్ మహిళా కోడ్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి మహిళా పక్షపాతిగా అయ్యారని అన్నారు. మహిళా మూర్తులైన సావిత్రీ భాయ్ పూలే రామాభాయ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు ఇంకా వక్తలు మాట్లాడుతూ సమాజంలో ఓర్పు, నేర్పు, సహనం, సౌశీల్యం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొనే ఔదార్యం, ఏదైనా సాధించే మనోధైర్యం నారీమణుల సొంతం అన్నారు . మహిళ అభ్యున్నతి కోసం మహిళలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతోపాటు వారి రక్షణ కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేష న్ జిల్లా అధ్యక్షులు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, విజయలక్ష్మి, శాంతి ఈశ్వరి,లక్ష్మీనారాయణ, ప్రకాష్ బాబు,ఆంజనేయులు, గంగాధర్ పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించండి..

శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా మిర్చి, పప్పు శెనగ, జొన్న, కంది తదితర పంటలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రైతులు మరియు ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఉరవకొండ నుంచి అనంతపురం వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో శింగనమల మండల రైతులు,రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్ ,మండల కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని కంది రైతులకు డబ్బులు చెల్లించ లేదన్నారు.మిర్చి, పప్పు శనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.మిర్చి పంటకు మద్దతు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల రామాంజనేయులు, గంపమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం మండల వ్యాప్తంగా శనివారం రోజున చోళ సముద్రం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా మహిళా సంఘాలు ,స్వచ్ఛంద సంస్థలు , ప్రభుత్వాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మార్చి 8 న మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి ముఖ్య కారణం మహిళా దినోత్సవం శ్రామిక ఉద్యమంతో మొదలై నేడు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగలలో ఎంత మేరకు ఎదిగారో తెలుసుకోవడం కోసం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాం అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ 1909 న మహిళా దినోత్సవం అని ప్రకటించింది. 1977న ఐక్యరాజ్యసమితి మార్చ్ 8న మహిళా దినోత్సవం అని ప్రకటించింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అనేక రంగాలలో సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానత్వాన్ని సాధించగలుగుతున్నారు. నేటికీ మహిళ తన అభిప్రాయాన్ని , నిర్ణయాలను స్వతంత్రాన్ని, స్వేచ్ఛను చెప్పుకునే స్థాయిలో లేకపోవడం మనం చూస్తూనే ఉన్నాం , కాబట్టి ఈ సృష్టిలో మహిళ అంటేనే ఈ సమాజానికి ఒక ఆదర్శం అనేది మనమందరము గుర్తించిచాలా భవిష్యత్తులో ఏ రంగాలలో అయినా కూడా సాధికారత దిశగా ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తూ పురుషుడుతో పాటు సమాన స్థాయికి ఎదగడం మనమందరం సంతోషించాల్సిన విషయం ,స్త్రీ అన్ని రంగాలలో ఎదగాలంటే గుడి బడి ఇల్లు అనేది చాలా ముఖ్యమైనవి, మొట్టమొదటి విద్య పూర్తిస్థాయిలో విద్యను అభ్యసించినప్పుడే అన్ని రంగాలలో అందరితో పాటు సమానంగా ఒక విశిష్టమైన గొప్ప స్థాయిలో ఎదగగలరు.ఈ సృష్టిలో ముఖ్యమైనది అమ్మ యొక్క బాధ్యత చాలా గొప్పది. అందుకే మహిళలు సాధికారత సాధించాలంటే ఒక మహిళ ఇంకొక మహిళకు సాధికారత సాధించే విషయంలో ఒకరికి ఒకరు తోడ్పాటు అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచేలా ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మహిళా సాధికారతను సాధిస్తూ ముందుకు అడుగులు వేయాలని ఆకాంక్షిద్దాం.

# అవనికి వెలుగు - కళా సాహిత్యాలతో ఎదుగు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మనిషి ఉన్నతి సాధించడానికి, మహోన్నత మానవునిగా రూపుదిద్దుకోవడానికి కళలు ఎంతగానో తోడ్పడు తాయని, అట్లాంటి కళలను చిన్ననాడే ఈ చిన్నారులు అభ్యసిస్తున్నందుకు ఎంతో ఆనందం వేస్తోందని, అనంతపురం ఆకాశవాణి ప్రోగ్రాం డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి ప్రశంసించారు. మర్తాడు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన బాలవాణి రేడియో కదంబకార్యక్రమం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, చిత్రలేఖనం లో ప్రతిభ చూపిన చిన్నారులకు అభినందన సభ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల రెండవ మండల విద్యాధికారి పాల్గొన్నారు. చిన్న నాటి నుండి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంటుందని, దీనికై నిరంతరం కృషి చేయాలని రెండవ ఎంఇవో వెంకట రమణ నాయక్ అన్నారు. సంస్కృతి కి కళలు మూలస్థంబాలని, చిన్ననాటి నుండే వాటిని బాగా అభ్యసించాలని ఆకాశవాణి అసిస్టెంట్ ఇంజనీర్ రమణ మూర్తి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల కు విచ్చేసిన ప్రముఖ యువ సంఘసేవకురాలు తెలుగు మహిళ కుమారి చరిత వండరస్ ఉమెన్ చిత్ర గ్యాలరీ ప్రారంభించి, కుటుంబంలో, సమాజంలో స్త్రీ ఔన్నత్యాన్నీ కొనియాడారు. పాఠశాల హెచ్ ఎం నాగరాజు మాట్లాడుతూ -చిత్రలేఖనం, రేడియో కార్యక్రమం వంటివి పిల్లల మేధోవికాసాన్ని పెంచుతాయన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమీషన్ మరియు క్రియేటివ్ ఫైన్ ఆర్ట్ వారు నిర్వహించిన పోటీ లలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. విజేతలుగా ఆయేషా, రేణుకుమార్, సుదర్శన్, భానుప్రకాష్, వంశీ కృష్ణ, యామిని, ఉదయశ్రీ,శిరీషా, అవంతిక,జయ సింహ, ప్రణయ్, మునీశ్వర్, ఆశియా, ఊహాశ్రీ, శ్రావణి, యేసు, ముస్కాన్, జస్ కుమార్, జగదీష్, నీరజ్ బంగారం, వెండి పతకాలు అందుకున్నారు. పిల్లలను ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయుడు ఎల్. ఆర్ .వెంకట రమణ ను అభినందించారు. తరువాత - అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిల్లలు మెచ్చిన టీచర్ పురస్కారాన్ని తేజా రాణి, లక్ష్మీ సుధీర్ అందుకున్నారు. కార్యక్రమం లో తల్లిదండ్రులు కమిటీ ఛైర్మన్ రాము, వైస్ ఛైర్మన్ ప్యారీ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, చిన్నారులకు మండల మొదటి ఎంఈవో తారా చంద్ర నాయక్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు వెంకటరమణ, వసుంధరా దేవి, ఆదినరసమ్మ, సిఆర్ఎంటి సంధ్యా రాణి ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాజియా, గౌతమి, సుబ్బమ్మ, శివమ్మ,పార్వతమ్మ, సుంకమ్మ, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, మండల ఉపాధ్యాయ బృందం,పాల్గొన్నా రు.ఆకాశవాణి అనౌన్సర్ హేమంత్ రాజ్ పాల్గొన్నారు. పతకాలు సాధించిన చిన్నారులను మండల ఉపాధ్యాయ బృందం ప్రశంచింది. విద్యార్థి నేస్తం సభ్యులు పరిమళ, సుజాత, వంశీ, సునీల్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న నగర మేయర్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఈద్గా మసీదులో శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో సామాన్యులతో కలిసి అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పాల్గొన్నారు. సామాన్యులతో కలిసి ఇఫ్తార్లో పాల్గొని ప్రత్యేక దువాను ఆచరించారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని రంజాన్ మాసంలో చేసిన ప్రతి పుణ్యం దాని పుణ్యఫలం రెట్టింపుగా లభిస్తుందని మొహమ్మద్ ప్రవక్త తెలియజేశారని ఆయన తెలిపారు. సామాన్యులతో కలిసి ఆయన ఇఫ్తార్ లో పాల్గొనడంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుని లాగా అందరితో కలిసి మెలసి ఆయన సామాన్యులలో ఒకరిగా నిలుస్తున్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ఆయన సామాన్యుని కి నిత్యం అందుబాటులో ఉండి వారితోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇందుకు ప్రధాన నిదర్శనం ఇలాంటి అంశాలే ప్రధాన నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక దువాతో పాటుగా అందరితో కలిసి నమాజ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు



## విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి..

**- 12న యువత పోరుబాట ర్యాలీని విజయవంతం చేయండి**

**-వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు పెండింగ్‌లో ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న యువత పోరుబాట ర్యాలీకి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని వివిధ ప్రవేట్ డిగ్రీ విద్యా సంస్థలు, హాస్టల్లో చంద్రశేఖర్ యాదవ్ పర్యటించి కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకుండా చేస్తున్న అన్యాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని చూస్తోందన్నారు. పెండింగ్లో ఉన 3,200 కోట్ల రూపాయల ఫీజు బకాయిలను విద్యార్థులకి చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యార్థి, యువత న్యాయం కోసం తలపెట్టనున్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తలబెట్టబోవు యువత పోరు బాట ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కైలాష్, నాయకులు నితిన్,వెంకట్,శేఖర్ అరవింద్,రాజేష్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలలో అసంబద్ధాలను సరిదిద్దాలి - యుటిఎఫ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారులు ఇటీవల కాలంలో ప్రకటించిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలో జరిగిన అసంబద్దాలను లోపాలను వెంటనే సవరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబుకు యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా లో వివిధ హోదాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలో కొంతమంది పేర్లు కనపడక పోవడం, టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం డేటా కు భిన్నంగా వివరాలుండడం, సీనియారిటీలో వ్యత్యాసాలు ఉండడం వలన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు, గందరగోళానికి, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవాధ్యక్షులు రమణయ్య జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు నాగేంద్ర వివిధ మండలాల నాయకులు ఆదిశేషయ్య, పవన్ కుమార్, జాకీర్ హుస్సేన్, గంగాధర్, ఓగులపతి, శివ రుద్రప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సన్మానించిన జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జ్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ జిల్లా కోర్టు అవరణంనందు జరిగిన కార్యక్రమం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి ని సన్మానిస్తున్న జిల్లా జడ్జ్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డా వినోద్ కుమార్ వి ఈసందర్భంగా జిల్లా జడ్జ్ కి మరియు జిల్లా కలెక్టర్ కి డి యం ఎచ్ ఓ డా ఈ బి దేవి కృతజ్ఞతలు తెలియజేసారు.




# 12న అనంతలో యువత పోరుబాట ర్యాలీకి తరలిరండి

**– వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జిల్లా కేంద్రంలో తలపెట్టిన యువత పోరుబాట ర్యాలీకి విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రూ.3200 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంత మంది పిల్లలకు అమ్మకు వందనం పథకం అందించడం జరుగుతుందని చెప్పి అధికారంలోకి 9 నెలలు కావాస్తున్నా హామీను నిలబెట్టుకోకుండా మహిళలను మోసం చేశారని,విద్యార్థులను సైతం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం నకు త్వరలోనే విద్యార్థులు చరమగీతం పాడతారని హెచ్చరించారు. వైయస్సార్ పార్టీ




ఆవిర్భావన దినోత్సవం సందర్భంగా యువకులే వైయస్సార్ పార్టీకి గుండెలాంటి వారిని అందుకే అదే రోజు యువత పోరు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం అనంతపురం,శింగనమల ,గుంతకల్లు ,రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు పవన్ కుమార్,రఫిక్ సూర్యకుమార్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెడపల్లి పంచాయతీ కార్యదర్శిపై కేసు నమోదు

**– దళితులపై దాడులను అరికట్టాలని మార్చి 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా – ఎమ్మార్పీఎస్,ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండలంలోని పెడపల్లి సచివాలయంలో తమ ఇంటికి ఆస్తి విలువ పత్రం కొరకు వెళ్లిన దళితులు రంగప్ప, తిప్పయ్యల ను అక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి కులం పేరుతో నానా దూర్భాషలాడి, వారిపై దాడి చేయడాన్ని ఎమ్మార్పీఎస్,ఎస్సీ,ఎస్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం బాధితులతో కలిసి పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాలో దళితులపైన, అనగారిన వర్గాలపైన అక్రమ కేసులు, దాడులు తీవ్రమైతున్నాయని వాటిని వెంటనే అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెడపల్లి సచివాలయంలో దళితులపై దాడి చేసిన పంచాయతీ కార్యదర్శి పై పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని తెలిపారు. కావున ఉన్నతాధికారులు అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారులే సామాన్యమైన ప్రజలపై,దళితులపై ఇలా దాడి చేయడానికి ఖండిస్తూ సోమవారం ఎస్సీ,ఎస్టీ,ఎంఆర్పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లోచర్ల నరసింహులు,వెంకటరాముడు, మాతంగి తిప్పన్న,పైపల్లి నరసింహ, కేశప్ప, కేఎన్.బాబు, ఓబుల్ కుమార్, పెద్దన్న,ఎస్.టి.డి నరసింహులు, ఫోటో సాయి, గిరిజన నాయకుడు రవి నాయక్, సిపిఎం గంగాద్రి, సంజీవ, రామయ్య, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి తగ్గించండి మహాప్రభో..

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** మేమేం మర మనుషులం కాదు... ఒకటి కాదు రెండు కాదు పది రకాల పనులు అప్పగించి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలంటే ఎలా చేయాలో దిక్కుతోచడం లేదు. అందుకు అనుగుణంగా మావద్ద సాంకేతికతను ఉపయోగించుకునేం దుకు పరికరాలు కూడా లేవు పని భారం తగ్గించాలని జిల్లాలోని గ్రామ సర్వేయర్లు వాపోతున్నారు. ప్రతిరోజు నిర్ణీత సమయంలో రీ సర్వే ఇన్ని ఎకరాలు పూర్తి చేయాలని లక్ష్యం విధిస్తున్నారని , ల్యాప్ టాప్ మండలానికి ఒకటి ఇచ్చి ఈ పనిని ఎప్పటికప్పుడు క్రోడీకరణ చేయాలంటే ఎలా అంటూ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. పి జి ఆర్ ఎస్ కు రాకపోతే మెమో ఇస్తామని ఒక వైపు తహసీల్దార్లు, రీ సర్వే చేయకపోతే షోకాజు నోటీసు ఇస్తామని ఎంఎస్ ఒత్తిడి చేస్తారు. రోజుకు 20 ఎకరాలు రీ సర్వే చేయాలంటూ ఇలా పని భారం మోపడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలోనూ మాకు ఫలానా సమస్యలు ఉన్నాయని విన్నవించుకున్నాం అయినప్పటికీ పట్టించుకోలేదు ప్రస్తుత ప్రభుత్వం కూడా యధాతధంగా వ్యవహరిస్తుండడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రెవెన్యూ రికార్డుల్లో తాతల కాలం నుంచి తప్పులు పేరుకుపోయాయని వాటిని సరి చేయకుండా ఫీల్డ్ లో మా మీద ఒత్తిడి తీసుకొస్తే మేమేం చేయగలమని ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ లో జరిగే తప్పులన్నిటికీ మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని,పదోన్నతులు లేని ఉద్యోగంలో కొనసాగుతున్నామని మమ్మల్ని అధమ స్థానంలో చూస్తున్నారని వాపోతున్నారు.



**సమస్యలపై జాయింట్ కలెక్టర్ కు వినతి..**

గ్రామ సచివాలయం సర్వేయర్లు పుట్టపర్తి కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను కలిసి సమస్యలు విన్నవించారు. మా సమస్యలు సావధానంగా విన్న జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే మా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేసి సీఎం డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా గ్రామ సర్వేయర్ల సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఎఫ్ఓపి ప్రకారం రోజుకు 20 ఎకరాలు చేయాల్సి ఉంటే 100 ఎకరాలు 600 ఎకరాలు చేయమంటారు , రీసర్వే కి వీఆర్వోలు హాజరు కావడంలేదని, ఒకేసారి వివిధ రకాలైన పనులు తగిన సమయం ఇవ్వకుండా సమయపాలన లేకుండా రాత్రిళ్ళు కూడా చేయాలంటున్నారని వాపోయారు. రెవెన్యూ డిపార్టుమెంటు ఫ్రీహోల్డ్ రైట్స్ అనే కేవలం సెట్ ఆఫ్ రికార్డ్ వర్క్ ఆగస్టు నెల నుండి దాదాపు 7 నెలలు గా ఇప్పటికీ చేస్తున్నారు అలాంటిది తర తరాలు శాశ్వితమైన రికార్డ్స్ చేసే రీసర్వేకి ఎందుకు టైం ఇవ్వకుండా సవంత్సరాల తరబడి చేసే పనిని నెలల్లో అయిపోవాలని ఒత్తిడి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



## 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

### – స్కూల్ టీచర్స్ అసోసియేషన్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు సత్యసాయి జిల్లా ప్రధానకార్యదర్శి పి.జయకృష్ణ అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు ని జిల్లా సైన్సు సెంటర్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల విద్యాశాఖ విడుదల చేసిన సబ్జెక్టు సీనియారిటీ జాబితాల్లో ఉన్న తప్పిదాలు సవరించాలన్నారు. సీనియారిటీ లిస్టులో జూనియర్ లు సీనియర్లుగా, సీనియర్లు జూనియర్స్ గా నమోదవ్వడం జరిగింది వాటిని సరి చేయాలి. సీనియారిటీ లిస్టులో కొంతమంది ఉపాధ్యాయుల విద్యార్హతలు తప్పుగా నమోదయ్యాయి. మెథడాలజీ సబ్జెక్టులు తప్పుగా నమోదయ్యాయి. సబ్జెక్టుల వారీగా సీనియారిటీ లిస్టులు ప్రకటించాలి. ప్రభుత్వ యాజమాన్య పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ యాజమాన్య లిస్టులోను, జిల్లా పరిషత్ వారు ప్రభుత్వ యాజమాన్య లిస్టులో ఉన్నారు వాటిని సరి చేయండి. అనారోగ్యం, వయోభారంతో బాధ పడుతున్న ఉపాధ్యాయులకు వారి అభ్యర్థన మేరకు స్పాట్ వాల్యూయేషన్ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శంకర్ నాయక్ , వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణం ఏర్పాటుపై కృతజ్ఞతలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండలానికి చెందిన మామిల కుంట క్రాస్ రేషన్ కార్డులు కలిగిన పలువురు లోచర్ల పంచాయతీ గుంటిపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ తీసుకువస్తున్న తరుణంలో. మామిళ్ళకుంట క్రాస్ లోనే రేషన్ సరుకులు అందించడం పట్ల వ్యవసాయ కార్మిక సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. 350 మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారు. అయితే వీరందరూ సుమారు దశాబ్ద కాలంగా పక్కనే ఉన్న గుంటి పల్లికి వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా కార్డు దారులు అనేక ఇబ్బందులు , అదనపు ఖర్చులు , రోజు కూలి నష్టపోయేవారు. దీన్ని గుర్తించిన వ్యవసాయ కార్మిక సంఘం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గత 3 నెలల క్రితం మామిళ్ళకుంట క్రాస్ గ్రామంలోని స్థానికంగా ప్రభుత్వ చౌక దుకాణం ఏర్పాటు చేయాలని రాతపూర్వకంగా స్థానికులతో కలిసి తాసిల్దార్ ని కోరగా ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించే విచారణ చేసే సమస్య తీవ్రతను గుర్తించే మండల తాసిల్దారు మామిళ్ళకుంట క్రాస్ లోనే ప్రభుత్వ చోవక దుకాణం ఏర్పాటు చేసి బియ్యం పంపిణీ చేయించడం జరిగింది. దీంతో అక్కడున్న లబ్బిదారులతో పాటు సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్, వ్యవసాయ మహిళా సంఘం జిల్లా నాయకురాలు కురబ రమాదేవి, స్థానికులు పోతక్క, చిన్నగమ్మ, గౌరమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డియస్సి పరీక్షలకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ

హిందూపురం మేజర్ న్యూస్:–వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఆన్లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని శ్రీ సత్య సాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారిని ఎస్. నిర్మలా జ్యోతి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.టెట్ (టీచర్ ఏలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన వారికి శ్రీ సత్య సాయి జిల్లా వాసులకు మాత్రమే బి.సి, ఈ బిసి కేటగిరీ లకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరించ బడును. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు, టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుదురు. ఈ శిక్షణ కొరకు మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. ఇందుకుగాను మెగా డి.యస్.సి. ఆన్లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాదికారిత అధికారి వారి కార్యాలయము, శ్రీ సత్య సాయి జిల్లా నందు మీ దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మార్చి 10 వ తేదీ నుండి దరఖాస్తు పత్రాలను ఈ కార్యాలయము నుండి పొందవచ్చును.మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయము లో గాని, ఫోన్ నెంబరు 9392141545 నందు సంప్రదించ గలరని ఆమె ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఆత్మ విశ్వాసంతో అడుగులు వేయండి

### – మహిళలకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత పిలుపు – వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ ఆత్మ విశ్వాసంతో అడుగులు వేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ముందుగా దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ మహిళ లేకపోతే ఈ సృష్టే లేదన్నారు. అలాంటి మహిళా లోకానికి ప్రతి ఒక్కరూ గౌరవ మర్యాదలు ఇవ్వాలన్నారు. సమాజంలో ఎవరూ చేయలేని బాధ్యతలను వాళ్లు చేస్తున్నారన్నారు. ఆడ, మగ అనే తేడా లేకుండా అందరూ సమానమే అనే భావన రావాలన్నారు. వైఎస్ జగన్ హయాంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడమే కాకుండా ఐదేళ్ల కాలంలో ఏకంగా రూ.1,89,519 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశామన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళల పేరిట పొదుపు సంఘాలలో ఉండే రూ.25,571 కోట్ల రుణాన్ని నాలుగు దఫాలుగా నేరుగా మహిళల చేతికి అందజేసినట్లు చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రుణాలు మాఫీ చేయకుండా మహిళల్ని మోసగించడమే కాకుండా.. సున్నా వడ్డీ పథకం సైతం రద్దు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వచ్చాక సున్నా వడ్డీ పథకాన్ని మళ్లీ అమలు చేసి ఏకంగా రూ. 4,969.04 కోట్లను అందించారన్నారు. వైఎస్ జగన్ హయాంలో మహాళాభ్యున్నతికి కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సున్నా వడ్డీ పథకానికి తిలోదకాలు ఇచ్చిందన్నారు. తల్లికి వందనం పథకానికి ఎగనామం పెట్టారన్నారు. మహిళల రక్షణ, భద్రత కోసం తెచ్చిన 'దిశ'ను కూడా కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా మహిళా సాధికారత, మహిళాభ్యున్నతి, మహిళల రక్షణ అనేవి మేడిపండు చందంగా ఉంటాయని విమర్శించారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా విభాగం నేతలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదన ఉప సంహరించాలి

### – ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.చక్రే నాయక్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ ప్రజా ప్రతింధులు చేస్తున్న ప్రతిపాదలను ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.చక్రే నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రెండవ రోడ్డులోని బంజారా భవన్‌లో ఏఐబిఎస్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయలు వెనుకబడిన వర్గాలుగా ఉన్నారంటు వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరా రెడ్డి అసెంబ్లీలో ప్రతిపాదించడాన్ని ఏఐబిఎస్ఎస్‌గా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలుగా అభివృద్ధి చెందిన వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చూడటం అన్యాయంగా ఉందన్నారు. ఇప్పుడిప్పుడే గిరిజనులు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి వైపు నడుస్తున్న తరుణంలో అన్ని విధాలుగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం సరికాదన్నారు. రాజకీయంగా వారు ఎంతో బలంగా ఉన్నారని మంత్రులుగా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పొలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అదే గిరిజన బంజరాల్లో మైదాన ప్రాంతాల నుంచి ఎవరైనా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఎస్సీ 17 రాష్ట్రాల్లో బోయ వాల్మీకులు ఎస్సీ జాబితాలో చలామణి అవుతున్నారని గుర్తు చేశారు. బోయ వాల్మీకులు బిసి (ఏ) రిజర్వేషన్‌లో ఉన్నరని వారికి వారికి అక్కడే అన్ని సంక్షేమ ఫలాలు, సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవన్నారు. అలా కాదని ఎస్టీ జాబితాలో చేర్చితే జన జీవన సంస్రవంతికి భవిష్యత్ గిరిజనులు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. పాలకు లు, ప్రభుత్వాలు బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదన ఉప సంహరించుకోవాలన్నారు. లేని పక్ష్యంలో రాష్ట్రంలో అన్ని జిల్లాలో ధర్నాలు, అవసరమైతే ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామన్నారు. గిరిజనులంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాలాజీ నాయక్, కార్యవర్గ సభ్యులు కిరణ్ నాయక్, కె.అశోక్ నాయక్, బి.గోపాల్ నాయక్, కె.రవిరామ్ నాయక్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుగుణబాయి, శివమణిబాయి, నాయకన్ చంద్రిబాయి, శేఖర్ నాయక్, రంగ్లా నాయక్, చంద్రకళా బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పరిగి మేజర్ న్యూస్:మండల కేంద్రమైన పరిగి మేజర్ పంచాయతీ లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సువర్ణ గాయిత్రి సరస్వతి యశోద శిరీష అమృత లను ఘనంగా సన్మానించారు భారతీయ జనతా పార్టీ సంబంధించి చంద్ర108మూర్తి ఎం శ్రీనివాసులు గురు ప్రసాద్ సురేష్ మూర్తి సిబ్బంది పాల్గొన్నారు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాలయంఅవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పరిగి వేణుగోపాలరావు పాల్గొని మహిళా సాధికారతపై ప్రసంగించారు.మహిళలు సమాజంలో ఒక ముఖ్యమైన భాగం. 1908లో 15,000 మంది మహిళలు న్యూయార్క్ నగరంలోని వీధుల్లోకి వచ్చి ఓటు హక్కులు, న్యాయమైన వేతనాల కోసం వాదించడంతో మొదలైంది. ఈ సాహసోపేతమైన చర్య 1909లో మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థాపించడానికి సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికాను ప్రేరేపించింది. ఈ ఆలోచన ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. దీని తర్వాత 1911లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అనేక దేశాలలో మొదటిసారిగా జరుపుకున్నారు. ఇది మహిళల హక్కుల పోరాటంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.అనంతరం 1917లో రష్యన్ మహిళల సమ్మె తర్వాత మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం మరింత పెరిగింది. చివరగా, ఐక్యరాజ్యసమితి 1975లో మహిళా దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించింది. అంతే కాకుండా సమానత్వం, హక్కుల కోసం మహిళలు చేస్తున్న నిరంతర పోరాటాన్ని గుర్తించింది. మహిళల విజయాలను గుర్తించడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం, సానుకూల మార్పును నడిపించడం లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమం గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది. అనంతరం మండల కన్వీనర్ నరసింహమూర్తి మాట్లాడుతూమహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

## – టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

పామిడి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. వేసవికాలంలో కూటమి నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కూటమికి చెందిన ఏ ఒక్క నాయకుడు కుటుంబం నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ ఫలాలు అర్హులకు అందజేసేందుకు కుటుంబ సాధికార సర్వే చేపట్టను న్నట్లు తెలిపారు. ప్రతి 30 ఓటర్లకు ఒక సారధిని నియమించి ఆయా కుటుంబాల అర్హతలను గుర్తించాలన్నారు. అప్పుడే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అర్హులకు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో శ్రమించిన కూటమి నాయకులకు సముచిత స్థానం కలుగుతుందన్నారు. ఇప్పటికే పలువురికి న్యాయం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షులు ప్రభాకర్ చౌదరి, మ ఎన్సిపల్



మాజీ చైర్మన్ గోస్పీరా, ఏపీ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మిదేవి, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ టీటీ రమణా రావు, జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేకు మీద పడి రైతుకు గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాప్తాడు మండలంలోని బుక్కచెర్లలో ప్రమాదవశాత్తు పశువుల పాకకు చెందిన రేకు మీద పడడంతో రైతు శ్రీనాథ్ రెడ్డికి గాయాలయ్యాయి. గాయపడిన రైతు శ్రీనాథ్ రెడ్డిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నడిమిపల్లి వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నార్పల మండలం నడిమిపల్లి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి తండ్రి కుమార్తెకు గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన శివయ్య, జయశ్రీ వివాహానికి హాజరయ్యేందుకు ఆటోలో ముదిగుబ్బకు బయలుదేరారు. మార్గమధ్యంలో నడిమిపల్లి వద్ద ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తాపడడంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సిండికేట్ నగర్‌లో చోరీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రూరల్ మండలం పరిధిలోని రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ జాతీయ రహదారిపై ఉన్న నాలుగు షాపులలో శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ముసుగులు ధరించి సిండికేట్ నగర్ జాతీయ రహదారిపై ఉన్న నాలుగు షాపులలో వారు చోరీకి పాల్పడ్డారు. వీటికి సంబంధించిన సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇద్దరు గుర్తుతెలియని దుండగులు షాపులలోకి ప్రవేశించి 18 వేల విలువచేసే సిగరెట్ ప్యాకెట్లను, 6000 నగదును అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఇటీవల కాలంలో చోరీల అధికమవుతున్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళను ఢీకొన్న బొలెరో

### – మహిళకు తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని టీవీ టవర్ సమీపంలో మహిళను బొలెరో వాహనం ఢీకొన్న సంఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. టీవీ టవర్ వద్ద వారి బంధువుల శుభకార్యానికి హాజరై రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న సనప గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి అనే మహిళను వెనుక నుంచి బొలెరో వాహనం వేగంగా వచ్చి డి కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

## సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు ,సి.కరుణాకర్ బాబు ప్రిన్సిపాల్ జి.లావణ్యారామ్ ముఖ్య అతిథిగా మమత శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులుకు సరదా ఆటల పాటలతో బాగా అలరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు స్త్రీల ఓర్పు, సహనం,సృష్టికి మూలం స్త్రీ అంటూ పాట రూపంలో స్త్రీల మీద వారికి ఉన్న గౌరవాన్ని తెలియజేసారు. ఆటలో గెలిచిన విద్యార్థుల తల్లిదండ్రులుకు బహుమతులు అందజేశారు.తల్లిదండ్రులు కూడా తమ భావాలను అందరితో పంచుకున్నారు. మహిళాలు వంట గదిలోనే కాకుండ అందరితో కలవడం వాళ్ళకి ఎంతో సంతోషాన్నిచ్చిందని స్కూల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. చివరిగా కేక్ కటింగ్ తో ఈ కార్యక్రమం ముగించారు.



# ప్రశాంత చిత్తంతో మంచి ఫలితాలు : సీఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీలు ఎటువంటి భయాందోళనలకు, ఒత్తిడికి గురి కాకుండా, ప్రశాంతమైన మనసుతో ఏకాగ్రతతో పాఠ్యాంశాలు పునచ్చరణ చేసుకుని మంచి ఫలితాలు సాధించగలరని శనివారం స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ సీఐ శివరాముడు పేర్కొన్నారు. అనంతపురం చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు విజయ్ బాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక బీసీ బాలికల వసతి గృహంలోని పదో తరగతి పరీక్షలకు హాజర వుతున్న విద్యార్థినీలకు పరీక్ష లకు అవసరమైన అట్టలు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు సీఐ శివరా ముడుతో కలిసి విద్యార్థినీలకు అంద జేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కలిగి ఉన్నా రన్నారు. చదువుతో మహిళలు స్వయం సమృద్ధి సాధించి, సమాజంలో ఉన్నత స్థాయి పొందగలుగుతున్నారు అన్నారు. ఒక మహిళ



విద్యావంతురాలైన ఆ ఇంటిలో అందరూ విద్యావంతు లవుతారు అన్న నానుడిని నిజం చేయాలన్నారు. భవిష్యత్తును నిర్దే శించి చదువు పట్ల నిర్లక్ష్యం వహించగా శ్రద్ధగా చదువు కొనసాగించాలన్నారు. అనంతరం పసిడి గృహంలోని మిగిలిన తరగతులకు చెందిన విద్యార్థినిలకు మిఠాయిలు, బిస్కెట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకురాలు సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ఉద్యోగమేళా..

### – ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ముతూట్ ఫైనాన్స్, ఎల్ అండ్ టి ఫైనాన్స్ సంస్థల కొరకు ఉద్యోగమేళా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన ఉద్యోగ మేళా ను నిర్వహిస్తున్నామని ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ తెలిపారు. ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ముతూట్ ఫైనాన్స్ మరియు ఎల్ అండ్ టి ఫైనాన్స్ సంస్థల కొరకు లి10.03.2025 (సోమవారం)లి స్థానిక లిఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్ డి ట స్టేడియం ఎదురుగా, అనంతపురములి నందు లిఇంటర్ పాస్, డిగ్రీ పాస్ / ఫెయిల్ అయిన 20 %-% 30 సంవత్సరముల వయస్సు కలిగిన నిరుద్యోగ "యువతీ, యువకుల" కొరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగ మేళా నందు పాల్గొను యువతీ, యువకుల అర్హతలుఇంటర్ పాస్, డిగ్రీ పాస్ / ఫెయిల్ అభ్యర్థులు కావలెను. వయస్సు: 20 - 30, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వుండవలెను. ఈ ఉద్యోగ మేళాలో ఎంపిక కాబడిన అభ్యర్థులు అనంతపురము సత్యసాయి జిల్లాలోని వివిధ మండలాలలోని ముతూట్ ఫైనాన్స్ ఎల్అండ్టి ఫైనాన్స్ సంస్థల బ్రాంచులలో పని చేయవలసి వుంటుంది. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలసరి జీతము రూ.15,000 నుండి రూ.25,000 వరకు వుంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో 10.03.2025 (సోమవారం)వ తేదీన హాజరుకావలెను. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

## ఎస్సీ విద్యార్థులకు ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్లను మరిన్ని పెంచాలి

### –అభ్యర్థులు ప్రాధాన్యత ఆధారంగానే డిఎస్సీ కోచింగ్ సెంటర్లనే ఎంపిక చేయాలి

### – ఎస్సీ,ఎస్సీ ఐక్యవేదిక, ఎంఎస్ఎఫ్ నాయకులు హెచ్చరిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా టెట్‌లో అర్హత సాధించిన ఎస్సీ విద్యార్థులకు ఉచిత డిఎస్సీ శిక్షణ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అనంతపురము జిల్లాలో మాదిగ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని, కేవలం ఒకటి,రెండు ఉచిత కోచింగ్ సెంటర్లలో కాకుండా మరిన్ని కోచింగ్ సెంటర్లను పెంచి ఎక్కువ మంది ఎస్సీ విద్యార్థులు ఉచిత డిఎస్సీ శిక్షణ ఇవ్వాలని ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, ఎంఎంస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్న చిరంజీవిలు డిమాండ్ చేశారు. శనివారం వారు నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా అత్యంత కరువు జిల్లా అని, ఎస్సీ జనాభా అధికంగా ఉందన్నారు. గత ఐదేళ్లు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని, ప్రస్తుతం నోటిఫికేషన్ వెలువడంతో టెట్‌లో అర్హత సాధించిన జిల్లాలో ఎంతో మంది ఎస్సీ యువతి, యువకులు డిఎస్సీకు సన్నద్ధమవుతున్నారన్నారు. అయితే జిల్లాలో ఎస్సీ విద్యార్థులు పేదలే అత్యధికంగా ఉన్నారని, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకునే స్థోమత కూడా లేదన్నారు. ఈ పరిస్థితుల్లో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా టెట్‌లోలో అర్హత సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గుర్తింపు పొందిన కోచింగ్ సెంటర్లల్లో ప్రభుత్వమే ఉచిత డిఎస్సీ శిక్షణ ఇచ్చేందుకు నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. ఈ నిర్ణయం ఎస్సీ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతుందన్నారు. జిల్లా కేంద్రంలో డిఎస్సీ శిక్షణ ఇచ్చే ప్రధాన కోచింగ్ సెంటర్లకే ఎస్సీ విద్యార్థులు ప్రాధాన్యత ఇస్తున్నారని, అయితే సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కూడా డిఎస్సీ కోచింగ్‌లో మంచి ఫ్యాకల్టీ ఉన్న, ప్రస్తుతం అభ్యర్థులు ఎక్కువ డిఎస్సీ కోచింగ్ తీసుకున్న సెంటర్లను ఎంపిక చేస్తే , డిఎస్సీలో కూడా మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అప్పా కమిటి సత్య సాయి జిల్లా అధ్యక్షుడు మద్దుల చెరువు , డీఎస్సీ అభ్యర్థులులు, ఎస్సీ ఎస్టీ వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, ఎమ్మెస్ ఎఫ్ నరసింహులు,ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జనరల్ సెక్రెటరీ సంతోష్ నాయక్,అప్ప కమిటీ అనంతపురం జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి పాల్గొన్నారు.





# వైభవంగా శ్రీ శివ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

## - పుష్ప విమానోత్సవంపై చెన్నకేశవుడు దర్శనం - స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే

యాడికి మేజర్ న్యూస్:పట్టణంలో శ్రీ శివ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజామునే స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి భక్తులు తెల్లవారుజామునే బారులు తీరారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం రెండవ రోజు ధ్వజారోహణ పూజ కార్యక్రమలు నిర్వహించారు. అలాగే స్వామివార్లను పుష్పక విమానోత్సవం తో ప్రత్యేక పుష్పాలంకరణతో పురవీధుల గుండా తిరుగుతూ భక్తులకు దర్శనం కల్పించారు.

### స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే

బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ శివ చెన్నకేశవ స్వామి వార్లను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం కల్పించి వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న కబడి పోటీలను తిలకించారు.

### మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యాడికి పట్టణంలో ఆశ వర్కర్ల తో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆయన మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు పాల్గొన్నారు.